# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

6.9.2025
శనివారం Saturday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 85

పేజీలు : 16
Pages : 16

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789





### జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను

# తీసుకురాలేం

4

**ఏకరూప పన్ను విధానం అసాధ్యం**
**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.



# తెలంగాణకు నూతన విద్యావిధానం

## ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి



- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడో మారు సీఎం
- తాను అలాగే కావాలని కోరుకుంటున్నా
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
- గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్ :** తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర

మిగతా 2 లో

## ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

- వీఎవో, వీఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర
- భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం

## ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

02

- దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి
- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

### ఉత్తమ ఉపాధ్యాయురాలుగా

# పవిత్ర అవార్డు స్వీకరణ

రాష్ట్రపతి చేతుల మీదిగా అందుకున్న సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల టీచర్



02



## భారత్‌తో సంబంధాలు దిగజారాయి

ట్రూత్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి

.. వివరాలు 4లో



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

నలుగురు మావోల దుర్మరణం

.. వివరాలు 2లో




## దేశంలో తొలి టెస్లా కారు విడుదల

తొలికారు కొనుగోలు చేసిన మహారాష్ట్ర మంత్రి

.. వివరాలు 4లో

### అదనపు యూరియా కౌంటర్లు

# ఏర్పాటు చేయాలి

- వచ్చే 20 రోజులు రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున రాష్ట్రానికి సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరాము
- నేడు రాష్ట్రానికి చేరిన 11,181 మెట్రిక్ టన్నుల యూరియా
- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రిగారు అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.



02

# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

## ఏడాదిన్నరగా తిరోగమన దిశలో పాలన

- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృధా
- దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లంబన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు.

03





## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

- కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
- ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సీఎం
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

03

# నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

- రైతులు నిరసన తెలిపితే వేధింపులా
- రేవంత్‌రెడ్డిపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు.

03



# తెలంగాణకు నూతన విద్యావిధానం

మొదటి పేజీ తరువాయి



కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్భంద విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్

పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ

## రాష్ట్రపతి చేతుల మీదిగా అందుకున్న టీచర్



**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్యాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విద్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటు-వంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటు-ందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు- వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు- ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె-క్ మహీంద్ర సైన్స్ అండ్ -టె-క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ-చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీ-చర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

# అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రిగారు అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేపట్టిన పంపిణీ విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మండలానికి ఒకటి లేదా రెండు PACS మాత్రమే ఉన్న ప్రాంతాలలో రైతు వేదికలను వాడుకొని గ్రామాల వారీగా, పాస్ పుస్తకాల ఆధారంగా ఒక రోజు ముందుగానే గ్రామాల వారిగా టోకెన్లు జారీ చేసి రైతులకు ఎరువులు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టోకెన్లు ఇవ్వడం ద్వారా రైతులు ఇబ్బందులు లేకుండా యూరియా పొందగలుగుతున్నారని మంత్రి తెలిపారు. ఈ పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కోఆపరేటివ్ మరియు మార్క్‌ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ మరియు విజిలెన్స్ విభాగాలతో కూడిన పర్యవేక్షణ వలన ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల గారు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు రాష్ట్రంలో యూరియా పరిస్థితులను కేంద్ర మంత్రులు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వానాకాలం సాగు విస్తీరణం సాగుతున్న ప్రస్తుత సమయంలో రైతులు యూరియా ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నారని మంత్రి సోదాహరణంగా వివరించి, వచ్చే 20 రోజుల్లో 2 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాలని గట్టిగా కోరారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, తూర్పు తీరంలోని వివిధ నౌకాశ్రయాలకు రానున్న నాలుగు దిగుమతి నౌకల నుండి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయం వల్ల రైతులు ప్రస్తుత పంట దశలో సకాలంలో ఎరువులు పొందగలుగుతారని మంత్రి వెల్లడించారు. దిగుమతి సరఫరా కాకుండా, RFCL మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుండి కూడా అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు. దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల గారు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రామగుండం RFCL ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకొని వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రులను కోరడం జరిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు. నిన్న ఢిల్లీలో మన కార్యదర్శిగారు కేబినెట్ సెక్రటరీని కలిసి వచ్చే 20 రోజుల్లో రోజుకు కనీసం 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున 2 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాలని గట్టిగా కోరినట్లు వివరించారు.

రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఒకేసారి అధిక మొత్తంలో నిల్వ చేసుకోవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరా వేగవంతం చేయాలని కేంద్రాన్ని వరుసగా విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు.

# ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

## జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏ చిన్న లోపం లేకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా భూభారతి చట్టం తయారుచేశామని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదవాడి భూములకు భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. ధరణి ద్వారా ఏర్పడిన సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించలేదు. భూ భారతి చట్టం చేసే సమయంలో సీఎం నిద్రలేని రాత్రులు గడిపారు. మా ప్రభుత్వంలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించారు. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కరించాం. చెప్పిన మాట వినలేదని గత ప్రభుత్వాధినేత గ్రామ రెవెన్యూ వ్యవస్థను రోడ్డున పడేశారు. కానీ, ప్రజాప్రభుత్వం మాత్రం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ చివరిలో భూభారతి వెబ్‌సైట్‌లోని రికార్డులను ప్రింట్ తీసి ప్రదర్శిస్తాంఅని పొంగులేటి తెలిపారు.


# ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు



ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

## నలుగురు మావోల దుర్మరణం



**ఛత్తీస్‌గఢ్ :** నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన శుక్రవారంఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు-, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 6 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

- ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
- విమర్శలతో గోదావరి జలాలు వృధా
- దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లండన్‌లో బీఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,సెప్టెంబర్ 5:** బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం అని బీఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనా లు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయా లు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టు-కోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు- అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు -టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు-ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు- ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు-రూ.లక్ష ఇస్తామన్నారు. ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టు-కు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. . ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీ-ఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీ-ఎంసీల నీటి నిల్వ సామర్థం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు. రూ.7 వేల కోట్లతో -టె-ండర్లు కూడా పిలిచారు. కాళేశ్వరం కూలిపోతే మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తావు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశావు. దానికి ఆధారం కాళేశ్వరం, మల్లన్న సాగరే కదా. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తంకుమార్ రెడ్డి అంటున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా?, ఒక ప్రాజెక్టు కట్టారా?, ఒక ఎకరానికి అయినా నీల్లు ఇచ్చారా అని ఆయనను అడిగా. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించా. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని' హరీశ్ రావు అన్నారు.

# బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

## కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు

### ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సీఎం ● పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# త్వరలో మరో 9వేల పోస్టులు భర్తీ

### - డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహా



**సంగారెడ్డి, సెప్టెంబర్ 5:** వైద్య ఆరోగ్య శాఖలో త్వరలో మరో 9వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ, నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేద ప్రజలు నాణ్యమైన ఉచిత విద్యతో పాటు మెరుగైన ఉచిత వైద్య సేవలు ప్రభుత్వపరంగా అందించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న తొమ్మిది వేల పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్య శాఖలో మరో వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక డేకేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి గ్రామంలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలు ద్వారా రోగులకు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేలా మొబైల్ వాహనాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ అధికారులు,పంచాయతీరాజ్ ,అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి: వాకాటి శ్రీహరి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:** తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు- ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు- పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు- తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు- మంత్రి వాకాటి తెలిపారు.



# నిమజ్జనంలో అపశృతి

### ట్రాక్టర్‌ను ఢీకొన్న డీసీఎం.. ఇద్దరు మృతి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5:** జాతీయ రహదారిపై వెళ్తున్న ట్రాక్టర్‌ను డీసీఎం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా నాచపల్లి గ్రామానికి చెందిన 11 మంది గురువారం అర్ధరాత్రి దాటాక జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి వద్ద ఉన్న కృష్ణా నదిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌పై గ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులో డీసీఎం వాహనం వెనక వైపు నుంచి ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రాక్టర్ ఇంజిన్‌పై డ్రైవర్ పక్కన కూర్చున్న మండ్ల శంకర్ (21), గుప్తా సాయి తేజ (23) అక్కడికక్కడే మృతి చెందారు. విష్ణు, అబ్దుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. డీసీఎం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందినదిగా గుర్తించారు. వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

# నిమజ్జనానికి వెళ్లిన యువకుడు మృతి

**మెదక్,సెప్టెంబర్ 5 :** జిల్లాలో విషాదం చోటు- చేసుకుంది.. జిల్లాలోని హవేలీ ఘనపూర్ తొగిటలో గణేష్ నిమజ్జనానికి వెళ్లిన యువకుడు కుంటలో శవమై తేలాడు. శుక్రవారంజరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తొగిట గ్రామానికి చెందిన 17 ఏళ్ళ సుధాకర్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం రామస్వామి కుంటలో గణేష్ నిమజ్జనానికి వెళ్ళాడు. నిమజ్జనం అనంతరం కనిపించకుండా పోయాడు. సుధాకర్ కనిపించకుండా పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు గణేష్ మండపం నిర్వాహకులు. నిర్వాహకుల సమాచారంలో గాలింపు చేపట్టిన పోలీసులు రామస్వామి కుంటలో సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు హవేలీ ఘనపూర్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. సుధాకర్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గణేష్ నిమజ్జనానికి సందడిగా వెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు చేరడంతో తీవ్ర దుఃఖంలో మునిగి పోయారు తల్లిదండ్రులు. సుధాకర్ ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయాడా లేక ఆత్మహత్య చేసుకునేందుకే కుంటలో దూకాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.-

# నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

## రైతులు నిరసన తెలిపితే వేధింపులా

### మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 5:** ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు-కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు- ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టు-కుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీ-ఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# ఎగువనుంచి ఆగిన వరదనీరు

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత

**నిజామాబాద్, సెప్టెంబర్ 5:** నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు శుక్రవారం మూసివేసినట్లు- ప్రాజెక్టు ఎస్ఇ జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎగువ నుంచి 70,188 వేల క్యూసెక్కుల వరద రావడంతో 9 గేట్ల ద్వారా 24 వేల 950 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలామని తెలిపారు. ఉదయం 11 గంటలకు గేట్లను మూసివేసి మిగతా కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,091.00 అడుగులు, 80.50 టిఎంసిలు కాగా శుక్రవారం సాయంత్రానికి 1,090.10 అడుగులు 77.289 టిఎంసిల నీరు నిల్వ ఉందని ఎఇఇ అక్తర్ తెలిపారు. వరద కెనాల్‌కు 18 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- డిఇ గణేశ్ తెలిపారు. కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు కెనాల్స్ ద్వారా నీటిని విడుదల చేయడంతో జలవిద్యుత్ కేంద్రంలోని 4 టర్బయిన్ల ద్వారా 36.45 మెగావాట్ల కరెంటు- ఉత్పత్తి చేశామని విద్యుత్ ఉత్పత్తి ఉపకేంద్రం డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.5486 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 666 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:** మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు. తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## సంపాదకీయం



# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ.. ఒక్కో గాథ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ.. మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జిఎస్టీని తీసుకుని వచ్చారు. జిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుం టున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపుఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు కాదని రైతులు చెప్తున్నా రు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం పరిశ్రమల శాఖ మంత్రి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

# దేశంలో తొలి టెస్లా కారు విడుదల

### కొనుగోలు చేసిన మహారాష్ట్ర మంత్రి




**ముంబై, సెప్టెంబర్ 5:** భారత్‌లో ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా తాజాగా తొలి కారును డెలివరీ చేసింది. దేశంలో టెస్లాకు తొలి కస్టమర్‌గా మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ నిలిచారు. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో సంస్థ ప్రతినిధులు మోడల్ వై కారు తాళాలను మంత్రికి అందజేశారు. ఈ షోరూమ్‌ను -టెస్లా జులైలో ప్రారంభించింది. టెస్లా కారును డెలివరీ తీసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవసరాల కోసం చేసిన కొనుగోలు కాదని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పర్యావరణహిత లక్ష్యాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. విద్యుత్ వాహన వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తాను స్వయంగా కారును డెలివరీ తీసుకున్నట్లు- తెలిపారు. పర్యావరణహిత సుస్థిర రవాణా వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈ కారును తన మనవడికి బహుమతిగా ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాబోయే పదేళ్లల్లో విద్యుత్ వాహన వినియోగం భారీ స్థాయిలో పెంచాలన్నది మహారాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో దాదాపు 5 వేల వరకూ ఈ-బస్సులు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక టెస్లా మోడల్ వై కారుకు సంబంధించి రెండు వేరియంట్స్ అందుబాటులో ఉన్నాయి. 60కేడబ్ల్యూహెచ్ ఎల్ఎఫ్‌పీ బ్యాటరీతో కూడిన రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే గరిష్ఠంగా 500 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. మరింత శక్తిమంతమైన బ్యాటరీ కలిగిన లాంగ్ రేంజ్ రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌తో సింగిల్ చార్జ్‌కు గరిష్ఠంగా 622 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇక టెస్లా త్వరలో ఢిల్లీలో మరో షో రూమ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

# వివాదంగా కేరళ కాంగ్రెస్ పోస్ట్

### బీఆర్‌ను అవమానించడమేనంటూ బిజెపి మండిపాటు

**పాట్నా, సెప్టెంబర్ 5:** సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీలను విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ పెట్టిన పోస్టు వివాదానికి దారి తీసింది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని పేర్కొనడంపై భాజపా మండిపడుతోంది. కేంద్రం జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్నును 40 శాతానికి పెంచింది. బీడీలపై 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ ఓ పోస్టు పెట్టింది. 'బీడీ, బిహార్ బి తోనే మొదలవుతాయి. వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆ తర్వాత ఈ పోస్టును డిలీట్ చేసింది. ఈ క్రమంలోనే ఇది వైరల్‌గా మారగా.. భాజపా నేతలు దీనిపై భగ్గుమంటున్నారు. ఇది బిహార్ ప్రజలను అవమానించడమేనని మండిపడతున్నారు. బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈ పోస్టుపై ఎక్స్‌లో స్పందించారు. 'మొదట ప్రధాని మోదీ, ఆయన దివంగత తల్లిని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అవమానించింది. ఇప్పుడు మొత్తం బిహార్‌కే అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ నిజమైన లక్షణం అని అన్నారు. భాజపా అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీన్ని ఆమోదిస్తారా అని ఆయన ప్రశ్నించారు. బిహార్‌కు ఏదైనా మంచి జరుగుతుందంటే.. అది ఆ పార్టీని చిరాకు పెడుతుందని వ్యాఖ్యానించారు.

# భారత్‌తో సంబంధాలు దిగజారాయి

### ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** భారత్-అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు- ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# జీఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

### ఎస్‌బీఐ నివేదికలో అంచనా




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు. జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రి-టైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మెుత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.

# 60కోట్ల మోసం కేసు

### శిల్పాశెట్టి దంపతలకు లుకౌట్ నోటీసులు



**ముంబై, సెప్టెంబర్ 5 :** బాలీవుడ్ నటి శిల్పా శెట్టి , ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా దంపతుల కు మరోషాక్ తగిలింది. రూ.60 కోట్ల మోసం కేసులో ఈ స్టార్ కపుల్స్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం చేశారని శిల్పా శెట్టి దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ముంబైకి చెందిన వ్యాపారి, లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ దీపక్ కొఠారీ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, రాజ్‌కుంద్రా దంపతులపై ముంబయి పోలీసులు లుకౌట్ సర్క్యులర్ జారీ చేసారు. ఓ వాణిజ్య ఒప్పందంతో ముడిపడి ఉన్న వ్యవహారంలో ముంబయికి చెందిన వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న అభియోగాలతో ఈ జంటపై గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆర్థిక నేరాల విభాగ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు ప్రస్తుతం ఈ జంట ట్రావెల్ లాగ్‌లను పరిశీలిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఆ సంస్థ ఆడిటర్‌ను సైతం విచారించినట్లు- సమాచారం. కేసు విచారణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉండేందుకు లుకౌట్ సర్క్యులర్ జారీ చేస్తుంటారు. ఒప్పందానికి సంబంధించి రూ.60 కోట్లు- మోసం చేశారని శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలపై దీపక్ కొఠారి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు జుహు పోలీసులు ఆగస్టు 14 కేసు నమోదు చేశారు. ఓ వైపు దీనిపై విచారణ జరుగుతుండగా శిల్పా దంపతులు తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తున్నారని అందుకే లుకౌట్ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు- సీనియర్ పోలీస్ అధికారి శుక్రవారం తెలిపారు.

# యాదాద్రీశుడికి ఇంటిని కానుకగా ఇచ్చిన భక్తుడు

**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** ఇటీవల తిరుమల శ్రీవారికి హైదరాబాద్‌కు చెందిన ఓ దంపతులు తమ ఇంటిని విరాళంగా ఇచ్చారు. ఇప్పుడు అదే తరహాలో మరో విశ్రాంత ఉద్యోగి తన ఇంటిని యాదగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామికి కానుకగా అందచేశారు. దీనివిలువ నాలుగు కోట్లు ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి విశేషమైన విరాళాన్ని అందించారు. హైదరాబాద్ తిలక్‌నగర్‌లో 152 గజాల్లో ఉన్న, రూ.4 కోట్ల విలువైన తన మూడంతస్తుల ఇంటిని ఆలయానికి దానం చేశారు. ఆలయ ఈవో వెంకట్రావు సమక్షంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి పేరు మీద చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గురువారం రిజిస్ట్రేషన్ చేయించారు. తర్వాత పత్రాల్ని ఆలయ ఈవో వెంకట్రావుకు అందించారు. ఈ సందర్భంగా ఈవో.. దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానించి, ప్రసాదం అందించారు. దాతను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యకార్యదర్శి శైలజా రామాయ్యర్ అభినందించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
6 సెప్టెంబర్ 2025
కరీంనగర్


# ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా తొలి వన్డే సిరీస్ విజయం

## 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా గెలుపు




దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది. 1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హొలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు.మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది.గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా తరపున నాంద్రే బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మహారాజ్ రెండు విజయాలు సాధించాడు.



# చరిత్ర సృష్టించిన సబలెంకా

## ఫైనల్‌కు దూసుకెళ్లిన అరీనా సబలెంకా


ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో టాప్ సీడ్ బెలారస్ బ్యూటీ అరీనా సబలెంకా ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-3, 6-4 తేడాతో నాలుగో సీడ్ జెస్సికా పెగులాను ఓడించింది. ఈ గెలుపుతో వరుసగా మూడు సార్లు యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన ప్లేయర్‌గా సబలెంకా రికార్డ్ నమోదు చేసింది. 2023, 2024తో పాటు తాజా ఎడిషన్‌లోనూ సబలెంకా ఫైనల్ చేరింది. గతేడాది జరిగిన ఫైనల్లోనూ పెగులాను సబలెంకా చిత్తు చేసింది. మరోసారి పెగులాపై పై చేయి సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే యూఎస్ ఓపెన్‌లో హ్యాట్రిక్ టైటిల్స్ గెలిచిన రెండో ప్లేయర్‌గా నిలుస్తుంది. 2012-2014 మధ్య అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా మూడు టైటిళ్లు గెలిచింది.పెగులాతో 2 గంటల 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సబలెంకా తొలి సెట్‌ను కోల్పోయింది. ఈ సెట్‌లో సబలెంకా అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. రెండో సెట్‌లో పుంజుకున్న ఈ వరల్డ్ నెంబర్ 1 ప్లేయర్..తనకే సాధ్యమైన పవర్‌ఫుల్ గేమ్‌తో పెగులాను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి వరకు ఆధిక్యం కాపాడుకొని సెట్‌ను సొంతం చేసుకుంది. ఆఖరి సెట్‌లో బ్రేక్ పాయింట్స్ సాధించిన సబలెంకా సునాయస విజయాన్నందుకొని ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా 8 ఏస్‌లతో పాటు 43 విన్నర్లు కొట్టగా.. నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేసింది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాలు రాగా.. మూడింటిని ఖాతాలో వేసుకుంది. మరోవైపు పెగులా 3 ఏస్‌లతో పాటు 21 విన్నర్లు కొట్టింది. 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 32 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే సొంతం చేసుకుంది. సబలెంకా మొత్తం 90 పాయింట్స్ రాబట్టగా.. పెగులా 88 పాయింట్స్‌కే పరిమితమైంది. సబలెంకా 16 గేమ్స్ గెలిస్తే.. పెగులా 13 గేమ్స్ గెలిచింది. ఆదివారం జరిగే ఫైనల్లో సబలెంకా.. అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో తలపడనుంది.



# రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్

భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడానికి చాలా మంది ఆటగాళ్ళు తరచుగా ఇబ్బంది పడుతుంటారు. జట్టులో చోటు సంపాదించాలంటే, ఆటగాళ్ళు దేశీయ, ఐపీఎల్‌లో సత్తా చాటాల్సి ఉంటుంది. తద్వారా వారు భారత జట్టులో చోటు సంపాదించగలరు. ఇంతలో, ఓ ఆటగాడు దులీప్ ట్రోఫీ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, ఈ ఆటగాడు భారత జట్టులో చోటు సంపాదించలేకపోతున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న 2025 దులీప్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో వెస్ట్ జోన్ బ్యాట్స్‌మన్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి తిరిగి తీసుకువచ్చి బలమైన స్థితికి తీసుకువచ్చాడు. అతని ఇన్నింగ్స్ వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి రక్షించి బలమైన స్థితిలో ఉంచడానికి పనిచేసింది. ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ బౌండరీల వర్షం కురిపించాడు. కానీ, చివరికి అతనికి మ్యాచ్ మధ్యలో ఊహించని సంఘటన చోటు చేసుకోవడంతో అతని హృదయాన్ని ముక్కలు చేసేసింది.దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, వెస్ట్ జోన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే, జట్టుకు చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్లు త్వరగా పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. జట్టు స్కోరు రెండు వికెట్లు కోల్పోయి 10 పరుగులు మాత్రమే అయింది. జట్టు ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించింది. ఇటువంటి పరిస్థితిలో, రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి అడుగుపెట్టి తన బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించాడు. అతను మొదట వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఆర్య దేశాయ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పారు. దేశాయ్ 40 పరుగులు అందించగా, గైక్వాడ్ నిరంతరం పరుగులు చేస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత, గైక్వాడ్‌కు శ్రేయాస్ అయ్యర్ మద్దతు లభించింది. అయితే, అయ్యర్ ఎక్కువ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. 28 బంతుల్లో 25 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. కానీ ఈలోగా, గైక్వాడ్ పరుగులు సాధించే వేగాన్ని కొనసాగించి తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.రుతురాజ్ గైక్వాడ్ చాలా సంయమనంతో బ్యాటింగ్ చేసి 131 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో నిరంతరం ఫోర్ల వర్షం కనిపించింది. సెంచరీ చేరుకునే సమయంలో అతను 16 ఫోర్లు కొట్టాడు. టీ సమయం వరకు, అతను అజేయంగా 121 పరుగులతో ఆడుతూ జట్టును బలమైన స్థితికి తీసుకెళ్లాడు.సెషన్ మారిన తర్వాత కూడా గైక్వాడ్ తన అద్భుతమైన ఆటను కొనసాగించాడు. స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ పెద్ద షాట్లు కూడా కొట్టాడు. చివరికి, అతను 206 బంతుల్లో 184 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 25 ఫోర్లు, ఒక సిక్సర్ వచ్చాయి. అయితే, అతను డబుల్ సెంచరీకి చాలా దగ్గరగా ఆగిపోయాడు. కేవలం 16 పరుగుల దూరంలో ఉన్నాడు. అతన్ని సరాన్ష్ జైన్ అవుట్ చేశాడు. గైక్వాడ్ ఇన్నింగ్స్ కారణంగా, వెస్ట్ జోన్ పేలవమైన ఆరంభం ఉన్నప్పటికీ పెద్ద స్కోరు సాధించడానికి పునాది వేసింది. ప్రారంభ ఎదురుదెబ్బల తర్వాత అతని సహకారం నిర్ణయాత్మకంగా నిరూపితమైంది. అతను అవుట్ అయ్యే సమయానికి, వెస్ట్ జోన్ స్కోరు బలమైన స్థానానికి చేరుకుంది. ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. రుతురాజ్ గైక్వాడ్ ఈ ప్రదర్శన దేశీయ క్రికెట్‌లో అతని స్థిరత్వాన్ని చూపిస్తుంది. దీనికి ముందు కూడా, అతను పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అతనికి ఎక్కువ అవకాశం లభించకపోయినా, దులీప్ ట్రోఫీలో ఈ ఇన్నింగ్స్ అతని ఫామ్, ఫిట్‌నెస్‌కు స్పష్టమైన సూచన.

# హార్దిక్ పాండ్య ఓ అరుదైన రికార్డు సాధించే ఛాన్స్



2025 ఆసియా కప్ టోర్నమెంట్ మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. దుబాయ్ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 10న భారత్ తమ తొలి మ్యాచ్‌లో యుఏఈతో తలపడనుంది. అయితే ఈ టోర్నీలో టీమ్ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ఓ అరుదైన రికార్డు సాధించే ఛాన్స్ ఉంది. ఆ ఘనత అందుకుంటే భారత తొలి క్రికెటర్?గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. హార్దిక్ పాండ్య 2016లో టీ20తోనే అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 9ఏళ్లుగా భారత జట్టులో కీలక ప్లేయర్?గా రాణిస్తున్నాడు. బ్యాటుతోపాటు, బంతితోనూ అద్భుతాలు సృష్టించి టీమ్ఇండియా అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అలా ఇప్పటిదాకా అంతర్జాతీయ టీ20 కెరీర్?లో 114 మ్యాచ్?ల్లో భారత్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో ఇప్పటిదాకా 1812 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్?లో 94 వికెట్లు పడగొట్టాడు.ఐపీఎల్? తర్వాత దాదాపు మూడు నెలల తర్వాత హార్దిక్ పాండ్య బరిలోకి దిగనున్నాడు. ఆసియా కప్?లో కీలక ఆల్?రౌండర్?గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ఈ క్రమంలోనే పాండ్యను ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ టోర్నీలోనే ఆ ఘనత అందుకునే అవకాశం ఉంది. పాండ్య ఇంకో 6 వికెట్లు పడగొడితే 100 టీ20 వికెట్లు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20 కెరీర్?లో భారత్? తరఫున 1000 పరుగులు, 100 వికెట్లు పూర్తి చేసిన ఏకైక క్రికెటర్?గా రికార్డుల్లోకెక్కుతాడు. ఇదివరకు భారత్? నుంచి ఏ క్రికెటర్ కూడా టీ20ల్లో ఈ ఘనత సాధించలేదు. కానీ అరంగేట్రం చేసిన తొమ్మిదేళ్లకే చరిత్ర సృష్టించే అవకాశం పాండ్య ముంగిట ఉంది.పాండ్య ఈ ఘనత అందుకుంటే, ప్రపంచంలో ఈ రికార్డు సాధించిన మూడో క్రికెటర్?గానూ నిలుస్తాడు. ఇంటర్నేషనల్ టీ20ల్లో ఇప్పటివరకు బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్, ఆఫ్ఘనిస్థాన్ ఆల్?రౌండర్ మహ్మద్ నబీ మాత్రమే 1000ం పరుగులతోపాటు, 100ం వికెట్లు పడగొట్టిన ప్లేయర్లుగా ఉన్నారు. దీంతో పాండ్య 100 వికెట్ల మైలురాయి అందుకోగానే, ప్రపంచంలోనే ఇంతటి అరుదైన ఘనత సాధించిన మూడో క్రికెటర్?గా రికార్డు సృష్టిస్తాడు. కాదా, ఈ టోర్నీలో టీమ్ఇండియా లీగ్, సూపర్ 4 స్టేజ్?లో కలిసి ఐదు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉంది. సెమీస్, ఫైనల్?కు చేరుకుంటే ఇంకా ఎక్కువ మ్యాచ్?లు ఆడుతుంది. అయితే ఈ రికార్డుకు పాండ్య కేవలం 6 వికెట్ల దూరంలోనే ఉన్నాడు. దీంతో ఆరు వికెట్లు పడగొట్టడం పాండ్యకు పెద్ద కష్టమేమీ కాదు. అందుకే ఈ టోర్నీలోనే హార్దిక్ ఈ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. ఆసియా కప్ టోర్నీలో పాల్గొనేందుకు టీమ్ఇండియా ప్లేయర్లు ఇప్పటికే యూఏఈ చేరుకోగా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హారిక్ గురువారం యూఏఈ బయల్దేరారు. ఈ ఇద్దరూ ముంబయి ఎయిర్?పోర్టులో కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి.

# ప్రపంచకప్ 2027 నుంచి ఇంగ్లండ్ ఔట్..?



ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు కష్టాల్లో పడింది. 2019లో వన్డే ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్, 2027లో జరగబోయే ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించలేని ప్రమాదంలో చిక్కుకుంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దారుణంగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం.2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. ఆ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్, లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఆ తర్వాత కూడా వన్డే క్రికెట్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. దీని ఫలితంగా ఐసీసీ వార్షిక వన్డే ర్యాంకింగ్స్‌లో ఆ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. 2027 ప్రపంచకప్ ఆతిథ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. వాటితో పాటు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం ఇంగ్లండ్ ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ, జింబాబ్వే, దక్షిణాఫ్రికాకు ఆతిథ్యం హోదాలో స్థానం కల్పిస్తే, ఇంగ్లండ్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది. దీంతో నేరుగా ప్రపంచకప్‌కు అర్హత లభించదు.ఇంగ్లండ్ ఆటగాళ్లు టెస్టు, టీ20 ఫార్మాట్‌లకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, వన్డే క్రికెట్‌పై దృష్టి పెట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఒక సంవత్సరంలో ఇంగ్లండ్ కేవలం మూడు వన్డేలు మాత్రమే గెలిచి, పేలవమైన గెలుపు/ఓటమి నిష్పత్తిని నమోదు చేసుకుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఇంగ్లండ్ 2027 ప్రపంచకప్‌లో చోటు కోసం క్వాలిఫయర్స్ ఆడాల్సి వస్తుంది.ప్రపంచ క్రికెట్‌లో ఒకప్పుడు నెంబర్ వన్ జట్టుగా వెలిగిన ఇంగ్లండ్ ఇప్పుడు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభం, అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జట్టు యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని, ఆటగాళ్లలో వన్డే క్రికెట్‌పై ఆసక్తి పెంచడం అవసరం. లేకపోతే, ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...


6 కరీంనగర్ శనివారం 6 సెప్టెంబర్ 2025


# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు

## తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు- ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు- టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు- టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు- తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు. 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.





## మెరిసిపోతున్న అనన్య..

ప్రస్తుతం ప్రపంచ ఫ్యాషన్ ప్రియులను అలరించడానికి GQ ఇండియా బెస్ట్ డ్రెస్డ్ 2025" ఈవెంట్ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ప్రత్యేకించి కొంతమంది హీరోయిన్స్ తమ అద్భుతమైన ఆకర్షణతో అందరి దృష్టిని తమ వైపు తిప్పుకున్నారు. ముఖ్యంగా వినూత్నమైన.. సరికొత్త హంగులతో రూపొందించిన ఈ దుస్తులు అటు చూసే ఆడియన్స్ కు కన్నుల విందుగా అనిపించడమే కాకుండా.. వీటిని ధరించిన సెలబ్రిటీలను దేవకన్యలుగా మార్చేశాయని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే తాజాగా ముత్యాలతో చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఒక డ్రెస్ ను ప్రముఖ హీరోయిన్ అనన్య పాండే ధరించింది. ఈ డ్రెస్ ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. వన్ పీస్ డ్రెస్ గా డిజైన్ చేసిన ఈ ముత్యాల డ్రెస్ థైస్ కనిపించేలా పైకి చాలా అందంగా తయారు చేశారు.. సుమారుగా కొన్ని వేల ముత్యాలను ఈ డ్రెస్ డిజైనింగ్ కోసం ఉపయోగించినట్లు తెలుస్తోంది. అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ చూసి కుర్రాలలో కవిత్వం పుట్టుకొస్తోంది. ముత్యములా కనిపిస్తున్న నిన్ను చూసి చంద్రుడు కూడా సిగ్గుపడతాడేమో సఖి అంటూ ఎవరికి వారు కవిత్వాలు పలికేస్తున్నారు. ఇంకొంతమంది అప్పుడే ముత్యపు దిబ్బ నుండి బయటకు వచ్చావా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ ఆమె అందాన్ని రెట్టింపు చేయడమే కాకుండా ఇలాంటి ఫ్యాషన్ దుస్తులు కూడా ఉంటాయా అని అభిమానుల సైతం నోరెళ్లపెట్టేలా చేస్తోందని చెప్పవచ్చు. ప్రస్తుతం అనన్యకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.




# పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్

## అనుష్క నటించి మెప్పించిన ఘాటి

సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని తీసుకొచ్చారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్తయిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి. వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళ్లు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి. అయితే ప్రాణాలకు తెగించి గంజాయిని అక్రమ రవాణా చేసే ఘాటీలకు కష్టానికి తగ్గ ఫలితం, గౌరవం దక్కకపోవడంతో ఆ తెగకు చెందిన దేశీరాజు (విక్రమ్ ప్రభు) ఓ ఆలోచన చేస్తాడు. తన మరదలు శీలావతి (అను)తో పాటు తోటి ఘాటీలతో కలిసి ఓ కొత్త దందాకు తెర లేపుతాడు. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం మొదలు పెడతారు. ఈ విషయం నాయుడు సోదరులకు తెలియడంతో ఘాటీలను అంతమొందించేందుకు సిద్ధమవుతారు. ఈ క్రమంలో శీలావతికి జరిగిన అన్యాయమేంటి? నాయుడు సోదరులతో ఆమె ఎలాంటి యుద్ధం చేసిందన్నదే సినిమా కథ. ఇదొక ప్రతీకార కథ. దీంట్లోని స్మగ్లింగ్ నేపథ్యాన్ని చూస్తే 'పుష్ప' ఛాయల్లో నుంచి వచ్చిన సినిమాలాగే అనిపిస్తుంది. తూర్పు కనుమలు.. అక్కడి కొండల మధ్య సాగే గంజాయి అక్రమ సాగు.. దాన్ని దందాగా చేసుకుని బతికే నాయుడు సోదరులు.. అతనిపైనున్న కార్పొరేట్ ముఠాను చూపిస్తూ కథను ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత ఘాటి తెగను తెరపైకి తెచ్చి వాళ్ల నేపథ్యాన్ని.. గంజాయి స్మగ్లింగ్‌లో వాళ్ల శక్తి సామర్థ్యాల్ని పరిచయం చేశారు. ప్రథమార్ధమంతా ఓ సామాన్య మహిళగా కనిపించిన కథానాయిక పాత్ర.. శీలావతిగా పూర్తి రా అండ్ రస్టిక్ లుక్‌లో అనుష్క ఆకట్టుకుంది. ఆమె ఇంత వరకూ ఈ తరహా పాత్రలో కనిపించలేదు. యాక్షన్ సన్నివేశాల్లోనూ అదరగొట్టింది. విద్యాసాగర్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలాన్నిచ్చాయి. తూర్పు కనుమల అందాల్ని మనోజ్ తన కెమెరాతో చక్కగా ఒడిసిపట్టారు.

# కాంతారా-2లో రిషబ్ యాక్షన్ సన్నివేశాలు

కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు. ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు- యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టు-లోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటు-లతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు. కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ

## కొత్త తరహాలో ...లిటిల్ హార్ట్స్

ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు తీసుకుంటుంది. స్కూల్ డేస్‌లోనూ... కాలేజీలోనూ మొగ్గ తొడిగిన ప్రేమకథలతో తరచూ సినిమాలు వస్తూనే ఉంటాయి. క్యాంపస్ స్టోరీలుగా, రొమాంటిక్ కామెడీ కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. వాటికి భిన్నంగా కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథతో ఈ చిత్రం రూపొందింది. ట్రైలర్‌లో చెప్పినట్టే అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానే ఉంటుంది. కానీ, కావల్సినంత ఫన్‌ని పండిస్తుంది. యువతరం నేపథ్యంలో సాగే ఇలాంటి సరదా సరదా సినిమాలు ఈ మధ్య కాలంలో రాలేదు. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా... హీరోయిన్‌కి దగ్గరయ్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్ధం సాగుతుంది. తన కొడుకు గురించి ఐఐటీ-, ఎన్ఐటీ- అంటూ పెద్ద పెద్ద కలలు కని, నిరాశచెందే ఓ ఫస్ట్రేటెడ్ తండ్రిగా రాజీవ్ కనకాల.. అంతే ఫస్ట్రేషన్‌తో కనిపించే హీరో ఫ్రెండ్ మధు (జయకృష్ణ) చేసే సందడి ప్రథమార్ధానికి హైలైట్. కాత్యాయని పాట చుట్టూ అల్లిన సన్నివేశాలు ద్వితీయార్ధానికి మరింత బలాన్ని ఇచ్చాయి. రచనలో ఉన్న బలం అది. హీరోయిన్ ఇంట్లో సన్నివేశాలు, హీరో తమ్ముడు చేసే అల్లరి, బాహుబలి రిజల్ట్‌ని హీరోహీరోయిన్ల ప్రేమకథతో ముడిపెడుతూ సినిమాని నడిపించిన తీరు... ఇలా ప్రతి ప్రయత్నం, ప్రతి పాత్ర నవ్వులు పంచేదే. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన హాస్యం ఈ సినిమాకి కలిసొచ్చే మరో అంశం.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# వీరంతా రైతులే కారా రేవంత్?

**యూరియా సరఫరా చేయడం చేతకాక రైతులపై నిందలు వేస్తారా?**

**మహిళలు ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం పంచాయతీ పెట్టుకోవడం....జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకోవడం చూసాం.**



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట( బి. ఆర్. నాయక్) సెప్టెంబర్ 5 :** మహబూబాబాద్ :జిల్లా కేంద్రం లో యూరియా బస్తాల కోసం మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని పొట్టు..పొట్టుగా కొట్టుకున్నారు. ప్రధాన రహదారిపై పొర్లాడుతూ కొట్టుకోవడం అందర్నీ విస్మయ పరిచింది. చుట్టుపక్కల వారు ఆపుతున్నా ఆగకుండా కొట్టుకున్నారు. చివరకు ఇద్దరు వ్యక్తులు ధైర్యం చేసి ఆ ఇద్దరు మహిళలను బలవంతంగా ఆపారు. మహబూబాబాద్ పట్టణం లోని వివేకానంద సెంటర్ లో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ముందు మహిళలు , పురుషులు ఆధార్ కార్డు జిరాక్స్ లు పట్టు కొని పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఒకరికొకరు నెట్టుకోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ సమయంలోనే ఇద్దరు మహిళలు తీవ్రంగా కొట్టుకున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని ఒక్కడు ఎరువులు కొరత ఉందని మరొకడు ఎరువుల కోసం నిరసనలు తెలిపేవారు అసలే రైతులే కాదని ఇంకొకడు ఇలా రైతుల గురించి నాలుకకు నరం లేదని కాంగ్రెస్ మంత్రులు నోటి కొచ్చినట్లు మాట్లాడుతున్నారు. మహిళలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు.

# పేటలో డాగ్ స్కాడ్, బాంబు డిస్పోసల్ స్కాడ్ తనిఖీలు



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 5 :** నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు. నారాయణపేట జిల్లా కేంద్రంలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్ స్కార్డ్ పోలీసులు మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే కొండ రెడ్డి పల్లి చెరువు వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అట్టి సమాచారము సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా శాంతియుతంగా పండుగలు జరుపుకోనీ మతసామ-రస్యాన్ని చాటాలని ఎస్పీ కోరారు.

# అపోలోలో ఎంబీబీఎస్ తల్లిదండ్రుల సమావేశం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 5: అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ చిత్తూరులో శుక్రవారం ఎంబీబీఎస్ 2022 బ్యాచ్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ %-% విద్యార్థుల అకడమిక్ ప్రగతి, క్లినికల్ ట్రైనింగ్, రాబోయే విద్యా అవకాశాలు, పరిశోధనలో పాల్గొనే అవకాశాలు వంటి అంశాలపై తల్లిదండ్రులతో సమాలోచన చేయడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మెంటర్%-%మెంటీ వ్యవస్థ ద్వారా విద్యార్థుల వ్యక్తిగత మరియు విద్యా సంబంధిత సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ఈ మీటింగ్‌లు వారిని మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ అశోక్ కుమార్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ కుమార్ అమృత్, డాక్టర్ కె. ప్రతాప్‌కుమార్, డాక్టర్ శ్రవణ దీప్తి పాల్గొని, విద్యార్థుల శిక్షణ మరియు క్లినికల్ ప్రాక్టీస్ విషయాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థుల అభ్యాసంపై తల్లిదండ్రుల అవగాహన పెంచడం, ఫ్యాకల్టీ%-%తల్లిదండ్రుల మధ్య బలమైన అనుసంధానం ఏర్పరచడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, విద్యార్థుల భవిష్యత్ కెరీర్ ప్రణాళికలపై మార్గనిర్దేశనం చేశారు. కార్యక్రమానికి బోధన సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో అంగీకరించారు.

# అపోలో నాలెడ్జ్ సిటీలో ఘనంగా టీచర్స్ డే



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 04: చిత్తూరు మురకంబట్టులోని అపోలో నాలెడ్జ్ సిటీలో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ది అపోలో యూనివర్శిటీ స్టూడెంట్స్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించి ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా వైస్-చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను స్మరించుకున్నారు. ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి బలమైన పునాది అని, వారి మార్గనిర్దేశం దేశ ప్రగతికి మూలస్తంభమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, ఎయిమ్స్‌ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టిన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సేతురామన్, డీన్‌లు డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ అన్వేష, డాక్టర్ షానీ, అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎయిమ్స్‌ఆర్‌లో టీచర్స్ డే

చిత్తూరు: అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్‌ఆర్)లో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు సందడిగా జరిగాయి. అపోలో మెడికల్ కాలేజీ విద్యార్థులు పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయనను స్మరించుకున్నారు. ముఖ్య అతిథిగా వైస్-చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ పాల్గొన్నారు. అనంతరం వేదికపై అధ్యాపకులు ఆట, పాటలతో విద్యార్థులను అలరించారు. ప్రత్యేకంగా మహిళా అధ్యాపకులు, పురుష అధ్యాపకులు వేర్వేరుగా చేసిన ర్యాప్‌వాక్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. విద్యార్థులు కేరింతలతో సమావేశ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. ఈ వేడుకల్లో ఎయిమ్స్‌ఆర్ డీన్ డా. ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టిన్, సీవోవో నరేష్‌కుమార్‌రెడ్డి, అసోసియేట్ డీన్‌లు డా. రమ్యా రామకృష్ణన్, డా. ఉషా అడిగ, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.

# చేపలు పట్టుకోవడానికి వెళ్లి వ్యక్తి మృతి



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 5 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని హనుమాన్ పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు తెలుగు జైపాల్ (35) చేపలు పట్టడానికి వెళ్లి బావిలో పడి మృతి చెందినట్లు హనుమాన్ పల్లి గ్రామస్తులు తెలిపారు. మత్స్య కార్మికుడు తెలుగు జైపాల్ భార్య సుజాత ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నీరటి నరసింహులు నాయుడు కోరారు.

# సంతోషంలో శెట్టిపల్లి భూ బాధితులు..

**సమస్యను పరిష్కరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అభినందనల వెల్లువ...**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరదించుతూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించి వేల కుటుంబాలలో సంతోషం నింపిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పోరాటాలు, నిరసనలను చేసి అలసిపోయిన తమ జీవితాలకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు వెలుగును నింపారని ఆనందపడుతూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి భూముల రైతులు ప్లాట్స్ కొనుగోలుదారులు తుడా చైర్మన్ గారిని కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తుడా చైర్మన్ కు జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

# దేవరకద్రలో ఘనంగా వాసవి మాత పల్లకి సేవ

**అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 5 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే అమ్మవారి పల్లకి సేవ పూజ కార్యక్రమాన్ని అర్చకుడు తరిమల హరిశంకర శర్మ ఆధ్వర్యంలో కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో పల్లకిలో అమ్మవారిని ఊరేగించారు. పురోహితుల వేదమంత్రాలు మధ్య ఈ పవిత్ర కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. అలాగే సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలు, ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే భక్తులకు అన్నదాన సంతర్పణ, ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వ కన్నయ్య శెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, వీహెచ్ పీ జిల్లా మాజీ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య, యువజన సంఘం అధ్యక్షుడు హరికాంత్ లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకద్రలో పూసిన బ్రహ్మ కమలం



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 5 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం రాత్రి ఓ ఇంట్లో బ్రహ్మ కమలం పూసింది. ఏడాదిలో ఒకరోజు మాత్రమే ఈ పువ్వు వికసిస్తుంది. అయితే స్థానికులైన ఆటోమొబైల్ వెంకటేష్ దంపతులు గత రెండేళ్ల క్రితం బ్రహ్మ కమలం మొక్కను కొనుగోలు చేసి తీసుకువచ్చి తమ పెరేట్లో పెంచుతున్నారు. అయితే ఆ మొక్క పువ్వు పూచింది. దీంతో ఆ దంపతులు పూచిన బ్రహ్మకమలం మొక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూచిన రెండు గంటలకే బ్రహ్మ కమలం పువ్వు వాడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఆ వాడ ప్రజలు బ్రహ్మ కమలం పువ్వును చూడడానికి ఎంతగానో ఆసక్తి కనబరిచారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## ఉచిత కంటి అద్దాల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 5:** పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం దాసర్ పల్లి గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 20మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి దాసర్ పల్లి గ్రామానికి చేరుకున్న వారికి శుక్రవారం రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు%ద% బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మంత్రివర్యులు తెలపడం జరిగింది, కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, అనుముద్దీన్, బోయ నరసింహ, రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ దాసర్ పల్లి గ్రామం నాయకులు లక్ష్మన్న, రవికుమార్, ప్రభాకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భారీ వేగంతో కల్వర్టును ఢీకొట్టిన కారు

### స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 05** కల్వర్టును ఢీకొట్టిన కారు బోలోనిపల్లెలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూపాల్ పల్లి నుంచి కొత్తగూడెం వెళ్తున్న మారుతి ఎర్టిగా నల్లబెల్లి మండలం బోలోనిపల్లి గ్రామ శివారులో కారు అదుపు తప్పి కల్వర్టును ఢీ కొట్టడంతో కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు అని గ్రామస్తులు తెలిపారు. వెంటనే గాయపడ్డ డ్రైవర్ను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఎంక్వయిరీ చేస్తున్నారు.

## ఆదర్శనగర్ గణనాథునికి 108 ప్రసాదాలు నైవేద్యాలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాఘావపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం రాత్రి వినాయకునికి గణనాథునికి 108 ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి 108 ప్రసాదాలను వినాయకునికి నైవేద్యంగా సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు, ఉపాధ్యక్షులు పదాల వెంకటేశ్వరరావు, కోశాధికారి చెన్న శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చింతకుంట, రాకేష్, ప్రచార కార్యదర్శి నీలకంఠ శ్రీనివాసరాజు, గౌరవ సలహాదారు రేగుల మోహన్, రాజోలి భూమయ్య, తోడూరి సతీష్ గౌడ్, చౌడార్పు శివప్రసాద్, ఆడెపు కిరణ్ కుమార్, అక్షినపల్లి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు ఇల్లెందుల వెంకట్ రాములు, జక్కుల లక్ష్మీనర్సయ్య, రాసూరి వేణుగోపాల్, వంగ శ్రీధర్, రాపెల్లి ప్రవీణ్, నల్ల శివ, నునుగొండ రవి, ఆడిటర్స్ సిరిపురం వెంకటేష్, కోటగిరి, మహేష్ ఆదర్శనగర్ కాలనీవాసులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ గురువులకు ఘన సన్మానం

- **మరికల్ రిషి హై స్కూల్‌లో ఉపాధ్యాయ గురువులకు ఘన సన్మానం**

**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 5 :** రిషి హై స్కూల్ లో ఉపాధ్యాయులకు ఘన సన్మానం సందర్భంగా మరికల్ రిషి హై స్కూల్‌లో రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు విద్యా సేవలో అపారమైన మేధాశక్తి, క్రమశిక్షణ, సేవాభావం ప్రదర్శించిన గురువులను సన్మానిస్తూ, విద్యార్థులకు ఆదర్శ ప్రేరణను అందిస్తూ ఈ వేడుక జరిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు రాంప్రకాష్ గుప్తా గారు, సుదర్శన్ సార్ గారు, వెంకట్రాములు పాల్గొని విద్యార్థులతో అనుభవాలు పంచుకున్నారు. వారిలో ఒకరు గణితంపై దిట్ట, మరొకరు తెలుగు భాషా పండితులు, మరో గురువు వక్తిత్వంలో నైపుణ్యశాలి. వారు "మూలభూతాలపై పట్టు, ప్రతిరోజూ సాధన, మాతృభాష పట్ల గౌరవం, విలువల ఆధారిత జీవనం" వంటి అంశాలను ప్రాముఖ్యంగా చెప్పి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా సందేశాలు అందించారు. ఈ సూచనలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులందరినీ ఆకట్టుకున్నాయి. స్కూల్ కరస్పాండెంట్ రమేష్ శెట్టి గారు, శ్రీ మణికంఠ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ టి.ఎల్. వెంకటేశ్వరరావు గారు, అకాడమిక్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి గారు, ప్రిన్సిపల్ సుజిష్




ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, కురుమూర్తి రోహిత్ నరేందర్ బాలరాజ్ నాగరాజ్ జ్ఞాన వినోద ఆశ వందన శ్రావణి లావణ్య శ్రీలక్ష్మి రిజ్వానా అనుపం తో పాటు మొత్తం ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రిటైర్డ్ గురువులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికి, సన్మానాలు అర్పించారు. స్కూల్ యాజమాన్యం రిటైర్డ్ ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులోనూ ఈ తరహా జ్ఞాన సదస్సులను కొనసాగిస్తామని వెల్లడించింది.

# యూరియా కొరతపై అనుమానాలు నివృత్తి చేయాలి

### ఎంపీ గురుమూర్తి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్‌లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలుపుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఇటీవల కేంద్ర రసాయనాల, ఎరువుల మంత్రికి లేఖ రాశారు. ఖరీఫ్ 2025 సీజన్‌లో ఎరువుల కొరత రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, వెంటనే తగినంత యూరియా సరఫరా చేయాలని తన లేఖలో కోరారు. రాష్ట్రంలో యూరియా అవసరం సుమారు 39 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని, అయితే అందుబాటులో ఉన్న నిల్వలు సరిపోవడం లేదని పేర్కొన్నారు. ఫలితంగా రైతులు ఎరువు కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోందని, కొనుగోళ్లపై పరిమితులు విధించబడుతున్నాయని, దీని కారణంగా యూరియా ధరలు పెరగడం వలన పంట సాగుపై రైతులలో ఆందోళనలు పెరుగుతున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ఎంపీ లేఖకు ప్రతిస్పందిస్తూ యూరియా సరఫరా వివరాలు




వెల్లడించారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 20 వరకు ఆంధ్రప్రదేశ్‌కు 6,33,940 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరం 4,08,451 మెట్రిక్ టన్నులు మాత్రమేనని తెలిపారు. అమ్మకాలు 4,76,160 మెట్రిక్ టన్నుల వరకు జరిగి, ప్రస్తుతం 1,57,780 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని, రాష్ట్రంలో అందుబాటు సక్రమంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని, ఏవైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తన శాఖ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఈ లేఖపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్పందిస్తూ సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తుంటే, రాష్ట్రంలో యూరియా అందుబాటులో లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా నిల్వలు బ్లాక్ మార్కెట్ కి తరలుతున్నాయా లేక కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా అనే అనుమానాలు రైతులలో వ్యక్తమవుతున్నాయని ఆయన తెలిపారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందాన రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి తయారయ్యిందని ఎంపీ ఎద్దేవా చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యూరియా కొరత సమస్యను పరిష్కరించి, రైతుల అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు.

# ఫెయిల్యూర్ అయిన బయ్యారం పోలీసులు!

- **ఏడాది కాలంగా FIR చేయకుండా ఫెయిల్యూర్ అయిన బయ్యారం పోలీసులు!**
- **DSP ఆఫీస్ కి వెళ్ళి పిటిషన్ ఇస్తే రిసీవ్డ్ కాపీ ఇచ్చారు.**
- **బయ్యారం SHO కి పిటిషన్ ఇస్తే హత్యాప్రయత్నం అనే పదం తొలగిస్తే రిసీవ్డ్ కాపీ ఇస్తా అన్నాడు**

**నేటి సాక్షి బయ్యారం సెప్టెంబర్ 05, 2025 :** బయ్యారం SHO నేరుగా పిటిషన్ ఇస్తే పని చేయడం లేదని పోస్ట్ ఆఫీస్ ద్వారా పిటిషన్ పంపా సాక్ష్యాలు ఉన్నాయా అని అడిగితే ఇద్దరు సాక్షులను ఇచ్చా! వాళ్ళ స్టేట్ మెంట్ కూడా తీసుకున్నారు విడియో రూపంలో.. ఈరోజు సెప్టెంబర్ 05, 2025, సెప్టెంబర్ 05, 2024 న పిటిషన్ ఇచ్చా.. ఈరోజు వరకు FIR అవ్వలేదు. ఏడాది కాలంగా విచారణ జరుగుతుందా FIR చేయడానికి? బయ్యారం పోలీసులు వాళ్ళని ఎందుకు కాపాడే ప్రయత్నం చేస్తున్నారు?? కారణం ఏమిటి??ఏడాది కాలంగా FIR ఎందుకు చేయడం లేదో నాకు కారణం చెప్పాల్సిన అవసరం ఉంది. కారణం చెప్తూ లిఖిత పూర్వకంగా నాకు పోస్ట్ చేయండి నా అడ్రస్ కి, ఇలా అడగడం ఇది నా ఫండమెంటల్ రైట్స్! FIR చేయడానికి ఇంత ఏమైనా ఇవ్వాలా బయ్యారం పోలీసులకు?నేను షాక్ అయింది ఎక్కడ అంటే బయ్యారం SHO హత్యాప్రయత్నం అనే పదం తీసివేస్తే నేను రిసీవ్డ్ కాపీ ఇస్తా అన్నాడు, అసలు నా పిటిషనే హత్యాప్రయత్నం గురించి, దాన్నే తొలగించి పిటిషన్ ఇవ్వు అంటే ఇంకా ఆ పిటిషన్ దేనికి??




హత్యాప్రయత్నం అనే పదమే లేకపోతే నేను పోలీస్ స్టేషన్ మెట్లు కూడా ఎక్కే అవసరం రాదు కదా! ఒక బాధ్యతగల SHO హత్యాప్రయత్నం అనే పదం తీసివేసి పిటిషన్ ఇవ్వండి అని ఎలా అంటారు చెప్పండి, హత్యాప్రయత్నం అనే పదం తీసేయండి అని బయ్యారంSHO అన్నాడంటే.. నా హత్యాప్రయత్నం గురించి SHO కి ముందే తెలుసుండాలి?? అందుకే వారిని కాపాడే ప్రయత్నం చేశారా?? అంటే SHO కి సామాన్యుల కంటే రౌడీషీటర్లే ముఖ్యమా?హత్యాప్రయత్నం అనే పదం తీసేయండి అని చెప్పే హక్కు SHO కి వుందా పిటిషన్ ఇచ్చే టైమ్ లో? పబ్లిక్ పిటిషన్ ఏది ఇస్తే అది తీసుకోవాలి ముందు, FIR చేసి విచారణ చేపట్టి అది ఫాల్స్ అని తేలితే అప్పుడు కదా డిసైడ్ చేయాలి పిటిషన్ టైమ్ లోనే హత్యాప్రయత్నం అనే పదం తీసేయండి అని అన్నాడంటే రౌడీ షీటర్కి, SHO కి మధ్య ఎంత బలమైన సంబంధాలు ఉండి ఉండాలి? మధ్యలో రెండు, మూడు సార్లు అడిగా బయ్యారం SHO నీ FIR ఎందుకు చేయడం లేదు అంటే.. మీ మీద ఎటాక్ ఏమి జరగలేదు కదా అని అన్నాడు. అంటే ఎటాక్ చేసే ముందు వాళ్ళు SHO కి చెప్పి చేస్తారా?? ఎటాక్ జరిగిన తర్వాత ఆ దాడిలో నా ప్రాణాలే పోవచ్చు, అప్పుడు వచ్చి ఏం చేస్తాడు SHO రిపోర్ట్ రాసుకొని పోతాడా?? అంటే బయ్యారం SHO నా చావుని కోరుకుంటున్నాడా? ఎటాక్ జరగకుండా ఆపడమే కదా పోలీస్ పని, ఇదే విషయం మీద SHO ఇంకా ఏమన్నాడంటే, మీరు SP కి లెటర్ పెట్టుకోండి నాకు ప్రాణహాని ఉంది సెక్యూరిటీ ఇవ్వండి అని ఉచిత సలహా ఇచ్చాడు. నాకు ప్రాణ హాని ఉందని రిపోర్ట్ ఇవ్వాల్సింది ఎవ్వరు SP కి, SHO నే కదా! పిటిషన్ టైమ్ లోనే హత్యాప్రయత్నం అనే పదం తీసేయండి అని చెప్పిన SHO, నాకు ప్రాణహాని ఉందనే రిపోర్ట్ ఎలా ఇస్తాడు! ప్రాథమిక స్టేజ్ లోనే రౌడీషీటర్లను కాపాడే ప్రయత్నం చేసిన SHO, వాళ్ళ నుంచి నాకు ప్రాణహాని ఉందనే రిపోర్ట్ వాళ్ళకి వ్యతిరేకంగా ఎలా ఇస్తాడు? ఏడాది కాలంగా చూసిన బయ్యారం పోలీసులు పని చేస్తారేమో అని, కానీ ఫెయిల్యూర్ అయ్యారు. బయ్యారంలో పోలీసులు వున్నది సామాన్యుల కోసం పని చేయడానికి కాదని నాకు అర్థం అయింది, పోలీసుల మీద నమ్మకం నాకు సన్నగిల్లింది.. ఇప్పుడు నాకున్న ఒకే ఒక దారి కోర్టు. గమనిక: నాకు ఏమైనా జరిగితే అది బయ్యారం పోలీసులదే బాధ్యత! నేను నిత్యం ప్రజల కోసం కొట్లాడే మనిషిని...

# లక్కీడ్రా లో లడ్డు దక్కించుకున్న ఫోటోగ్రాఫర్ శంకర్

### వారాహి యూత్ సభ్యులకు కృతజ్ఞతలు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాఘావపు నర్సయ్య ) :** నవరాత్రులు గణపతి చేతిలో పెట్టిన లడ్డు మనకు లభించాలంటే ఎన్నో జన్మల పుణ్యఫలమని అంటారు పెద్దలు. దేవతలలో ఆదిదేవుడిగా చెప్పుకునే గణపతికి తొమ్మిది రోజులపాటు పూజలు ఉపవాస దీక్షలు చేస్తారు. ఈ ఉత్సవాలలో గణపతి చేతిలో ఉంచిన లడ్డూను చివరి రోజు వేలం వేస్తారు. ఆ వేలంలో గెలిచిన లడ్డూను దేవుడు ఇచ్చిన ఫలంగా భక్తులు భావిస్తారు. కోరుట్లలోని 'వారాహి యూత్' ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద నిర్వహించిన లడ్డు లక్కీ డ్రా లో పట్టణానికి చెందిన 'ఫోటోగ్రాఫర్' అనుమల్ల శంకర్ కు బంపర్ లక్కీ డీప్ ఆఫర్ తగిలింది. ఈ సందర్భంగా అనుమల్ల శంకర్ మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యం చేసుకుంటే ఇలాంటి అదృష్టం వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. వారాహి యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
6 సెప్టెంబర్ 2025



# జనాయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం




- **ఉపాధ్యాయులు సామాజిక నిర్మాతలు : డాక్టర్ మునీర్**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** గురువులను పూజించడం అంటే సమాజాన్ని గౌరవించడమే అని ఉపాధ్యాయులు సామాజిక నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణ ఒక ఉపాధ్యాయుడనే కాకుండా దేశానికి రాష్ట్రపతి అయి ఉపాధ్యాయులకు మార్గదర్శకుడుగా నిలిచాడని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల విద్యాధికారి బాలు నాయక్, నాగార్జున విద్యాసంస్థల అధినేత అనుముల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు మరియు మిత్రుల సహకారంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్ మాట్లాడుతూ, జనయత్రి ఫౌండేషన్ ని స్థాపించి, తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. అనంతరం అనుముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి తల్లి తండ్రి తర్వాత గురువే మార్గదర్శకుడని ప్రతి వ్యక్తి ఉన్నత చదువులు చదివి, గొప్ప పదవులు పొందినప్పుడు ముందుగా సంతోషించేది ఉపాధ్యాయుడే నని, ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ మునీర్ గొప్ప సామాజి కవేత్తని కొనియాడారు. తదనంతరం వందమంది ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్, ట్రాస్మా ఫేస్ వన్ టౌన్ ప్రెసిడెంటు శ్రీపతి శ్రీనివాస్, రాష్ట్ర కబడ్డీ డిస్పిన్ చైర్మన్ రత్నం, వాకర్స్ అసోసియేషన్ వాస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ ప్రెసిడెంట్ షేక్ ఎండి అహ్మద్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, జనయత్రి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



- **బిఆర్ఎస్ లో భారీ చేరికలు**
- **యూరియా కొరతతో అల్లాడుతున్న రైతులు**
- **దొంగ ఏడుపుతో ఏడ్డి ఎన్నికల్లో గెలిచి ప్రజలకు చేసింది ఏమీ లేదు**
- **రాబోయే రోజుల్లో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం**

**నేటి సాక్షి,బుగ్గారం.** బుగ్గారం మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నారని ఎక్కడ చూసినా రైతులు రోడ్లమీద యూరియా షాపుల వద్ద గంటల తరబడి నిలబడి అలసిపోతున్నారని పంట పొలాలను చూస్తే కడుపు తరుక్కుపోతుందని అన్నారు. దొంగ ఏడుపుతో గెలిచిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఏం చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు. పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఉండేది. కాని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.తదనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏలాంటి అభివృద్ధి,సంక్షేమం జరగడం లేదని ప్రజలు నిరాశతో ఉన్నారు. ఒక మంత్రి వై ఉండి కనీసం నీ నియోజకవర్గంలో యూరియా కొరత లేకుండా చూడలేకపోతున్నారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి దాదాపు 200 కోట్ల రూపాయల నిధులను తీసుకొస్తే నువ్వు గెలిచినాక చేతగానితనంతో ఆ డబ్బును తిరిగి తీసుకువచ్చి అభివృద్ధి చేయలేకపోయావని విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిచి కనీసం ఒక్క తట్టెడు మట్టి కూడ పోయలేదని కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఏమీ లేదని ఘాటుగా మాట్లాడారు. అదేవిధంగా కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి రానున్న స్థానిక ఎన్నికలలో మన నాయకులను రిజర్వేషన్ ప్రకారం పోటీ చేపించి గెలిచేటట్లు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు.పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని నిరాశతో భారీ సంఖ్యలో తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మసర్తి రాజిరెడ్డి సిరికొండ మాజీ ఎంపిటిసి చెక్కారెడ్డి పలువురు యువ నాయకులు భారీ సంఖ్యలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# పేదలకు మేలు చేసేలా సంస్కరణలు తెస్తున్న ప్రధాని



- **గణపతి,దసరా,దీపావళి కి మోడీ కానుకగా జీఎస్టీ తగ్గింపు..**
- **బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్**

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ( కోక్కుల వంశీ ) :** భారతీయ జనతా పార్టీ రుద్రంగి మండల కేంద్రంలో బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేశ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జిఎస్టి తగ్గించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ... గణపతి దసరా దీపావళి పండుగల మోడీ కానుకగా దేశ ప్రజలందరికీ జీఎస్టీ తగ్గింపు చేయడం చాలా శుభ పరిణామం, దేశంలో నరేంద్ర మోడీ 2014 అధికారంలోకి వచ్చిన తర్వాత అంత్యోదయ లక్ష్యంతో పని చేస్తూ పేద ప్రజల మన్ననాలు పొందుతు మూడోసారి అధికారంలోకి రావడం, వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికీ నిత్యవసర వస్తువులపై జిఎస్టి 18% ఉన్న జిఎస్టిని 5% శాతానికి తగ్గించడం, అలాగే ఆరోగ్య, జీవిత భీమా పై పూర్తిగా జిఎస్టి ని రద్దు చేయడం, పిల్లల చదువులకు సంబంధించిన వస్తువులపై పూర్తీ గా రద్దు చేయడం, ఎలక్ట్రిక్ వాహనాలు దానిపై జిఎస్టిని తగ్గించే సంస్కరణాలు తీసుకురావడం దేశ ప్రజలందరికీ పండుగ వాతావరణం అని ,రేపటి రోజున పెట్రోల్ డీజిల్ రేట్లు కూడా ధరలు తగ్గే అవకాశం చాలా ఉన్నదని దీనిని పూర్తి స్థాయి లో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ, 20147 కల్లా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చడంలో ఈ సంస్కరణాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బీజేపీ ప్రజల పక్షపాతి అని, రాబోయే 15 సంవత్సరాలు నరేంద్రమోడీ దేశ ప్రజలకు సేవ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్,మీసల రవీందర్, పెద్ది శ్రావణ్, గడ్డం రవీందర్, గోసికొండ నవీన్, బొబ్బిలి నితీష్, గోపరావేణి యస్వంత్, బొబ్బిలి జగదీష్, నాయిని వంశీ, కంటే నరేష్, ఎల్లాల రమేష్ రెడ్డి,లక్కకుల హర్షవర్ధన్, కాసోజీ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి గిరిజన ఉద్యోగుల సంఘం పూజలు




**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 5 :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆర్ పంతు నాయక్ జిల్లా గిరిజన భవన్ లో శుక్రవారం జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం మరియు సేవా సంఘం నాయకులు, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి వేడుకల సందర్భంగా వారు ఈ పూజలు నిర్వహించారు. గత 15 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న మట్టి వినాయకుని మండపానికి జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు పూజలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు కే.శంకర్ మరియు జిల్లా గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు రవి రాథోడ్ తెలియజేశారు. అందులో భాగంగానే ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగారాం నాయక్, సుభాష్ రాథోడ్, ట్రెజరర్ ఆనంద్ ,గౌరవ అధ్యక్షుడు అంతిరాం నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు నాయక్,అసోసియేట్ ప్రెసిడెంట్స్ గాంగ్య నాయక్, బహదూర్ నాయక్ జిల్లా నుండి రాష్ట్ర నాయకులు గా వ్యవహరిస్తున్న బాలు మహేందర్ ,శంకర్ చౌహాన్ మరియు ఉద్యోగుల సంఘం నాయకులు శంకర్ నాయక్ గణేష్ నాయక్ మరియు సేవా సంఘం నాయకులు గోవర్ధన్ నాయక్, చంద్ర నాయక్, రవి నాయక్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు




**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో గౌడ యూత్ ఆధ్వర్యంలో యువకులు ట్రాలీ ఆటోలో వినాయకుడిని గంగమ్మ ఒడికి తరలించి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో పురుషోత్తం శ్రీనివాస్ కందాల నవీన్ యువకులు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్లలో నేడు వినాయక నిమజ్జనం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం సెప్టెంబర్ 6న జరుగనుంది. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు, వినాయక మండపాల నిర్వాహకులకు మున్సిపల్ కమిషనర్ రవిందర్ ప్రకటన విడుదల చేశారు. నిమజ్జన కార్యక్రమం రోజున సాయంత్రం 6 గంటలలోపు వినాయక విగ్రహాలను కాలేజ్ గ్రౌండ్‌కు తీసుకురావాలని ఆయన మండప నిర్వాహకులకు సూచించారు.ప్రజలు క్రమశిక్షణగా వ్యవహరించి, అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రవిందర్ విజ్ఞప్తి చేశారు.

## ఎడ్లబండిపై గణేషుడి ఊరేగింపు నిమజ్జనం



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ పట్టణానికి చెందిన మహింద్ర యువజన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడి నిమజ్జన ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. నవరాత్రులు గణపతిని ఆరాధించి ఉత్సవాలు నిర్వహించిన యువకులు శుక్రవారం నిమజ్జనం వేళ స్వామి వారి విగ్రహన్ని ఎడ్ల బండిలో పెట్టి ఊరేగించారు. అనంతరం స్థానిక వాగులో నిమజ్జనం చేసారు. మహిళలు కోలాటం ఆడుతూ ప్రత్యేక ఆకర్శనగా నిలిచారు.అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం రామాజీపేట గ్రామంలోని శివాజీ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం కన్నుల పండవగా జరిగింది. పచ్చదనంతో కూడిన కొబ్బరి పందిరి మధ్య మట్టి వినాయకుని ప్రతిమ చూపరులను ఎంతో ఆకట్టుకుంది. భక్తి, ఆహ్లాదంతో పాటు పర్యావరణహితంగా నిర్వహించిన వినాయక నిమజ్జనాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట రెడ్డి సంఘం మహిళలు, యువతి, యువకులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## రాయికల్ లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**నేటిసాక్షి, రాయికల్ :** కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులపై పన్ను రేట్లను భారీగా తగ్గించడాన్ని హార్షిస్తూ రాయికల్ మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు శుక్రవారం ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. జీఎస్టీ పాలక మండలి తీసుకున్న ఈ నిర్ణయంపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. బిజెపి రాయికల్ మండల, పట్టణ, శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ, మండల అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, ఆకుల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ, కురుమ నారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి భూమేష్, సంజీవ్ ఉపాధ్యక్షులు కాడర్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, ఉడుత రవీందర్, సంకోజి మహేష్, ఎస్టి మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్, అల్లె నరసయ్య, మల్లేష్ యాదవ్, సతీష్, రాము, గంగరాజం, గంగాధర్ నాయక్, సతీష్, రైతు నాయకులు మహేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## ఆలయ అభివృద్ధికి ఎంపి నిధులు మంజూరు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణం మూడో వార్డులోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంటరీ సభ్యులు అరవింద్ ధర్మపురిరూ3లక్షల నిధులను మంజూరు చేసారు. ఈ మేరకు ప్రొసీడింగు కాఫీలను రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజలింగంకు శుక్రవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కొరకై ఎంపీ దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బన్న సంజీవ్, కూనారపు భూమేష్ బూత్ శక్తి కేంద్రం ఇంచార్జ్ సుంటిగీకర్ రాము, విట్టల్, మధు, బసవరాజ్, గణేష్ ,మాధవ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ భవానీ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటిసాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శ్రీ భవానీ సేవా సమితి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా రాయిల్ల జనార్ధన్, ముఖ్య సలహాదారుడుగా గంగాధరి సురేష్, నూతన అధ్యక్షుడుగా శ్రీగద్దె సుమన్ ,ఉపాధ్యక్షులుగా కొయల్ కర్ వినోద్, తొగిటి రవితేజ, ప్రధాన కార్యదర్శి మోర శశికాంత్, కోశాధికారిగా గట్టు నవీన్ కుమార్ , సంయుక్త కార్యదర్శిలుగా దువ్వాక కృష్ణ చైతన్య, శ్రీ గద్దె శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పారిపెల్లి శివ ప్రసాద్,కటుకం శివ కుమార్, గట్ల తరుణ్, కొయిల్ కర్ పవన్, కుంబలకర్ వెంకటేష్, కట్టెకొల అకిలేష్ లను ఏకగ్రీవంగా శ్రీ భవానీ సేవా సమితి సభ్యులు సమిష్టిగా ఎన్నుకున్నారు.

## లడ్డు వేలం పాట



**నేటి సాక్షి, నారాయణపేట సెప్టెంబర్ 5 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గల గత సంవత్సరం రామ్ రహీం ఫ్రెండ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని పవిత్ర లడ్డును వేలంపాటలో పన్నెండు వేల రూపాయలకు దక్కించుకున్న జట్రం రాజేష్ గౌడ్ గారు ఈరోజు జట్రం లక్ష్మయ్య గౌడ్ గారి చేతులమీదుగా ఇవ్వడం జరిగింది.వారికి రామ్ రహీం ఫ్రెండ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

## భక్తిశ్రద్ధలతో మీలాద్- ఉన్-నబీ వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 5:** మహబూబ్ నగర్ జిల్లాలో శుక్రవారం ముస్లిం సోదరులు మొహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్-ఉన్-నబి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది ఈ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి జిల్లాలోని ఆయా ప్రార్థన స్థలాలైన మజీద్ లలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్వదిన వేడుకల చరిత్రను ముస్లిం సోదరులకు మత పెద్దలు వివరించారు. ఈ సందర్భంగా ఆయా మజీద్ లను రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులంతా అధిక సంఖ్యలో తరలిరావడంతో వారితో మజీద్ లు కిటకిటలాడాయి.

# పాలమూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



- జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 5 :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో శుక్రవారం జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల లో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసినట్లు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కే. శంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డి విద్య అని అన్నారు. అదేవిధంగా సూర్యుడు లేకుండా వెలుగు లేదు, ఔషధం సేవించకుండా రోగం నశించదు, గురువు లేకుండా జ్ఞానము లభించదన్నారు. అదేవిధంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవల గురించి వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగారాం ,సుభాష్ రాథోడ్, గౌరవ అధ్యక్షుడు అంతిరాం నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్స్ గాంగ్య నాయక్, బహదూర్ నాయక్, రాష్ట్ర నాయకులు బాలు మహేందర్ ,శంకర్ చౌహాన్, శంకర్ నాయక్ ,గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నట్లు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శంకర్ తెలిపారు.

# చైతన్య కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి- పూరెల బాపు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ :** జగిత్యాలలో నిబంధనలకు విరుద్ధంగా కృష్ణానగర్లో నడుస్తున్న చైతన్య కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి నిద్రమత్తులో అధికారీని ఫోన్లు చేసిన స్పందించని మండల విద్యాశాఖ అధికారి చంద్రకళ మేడంనీ విద్యాశాఖ బాధ్యతల నుంచి తొలగించాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రేవంత్ డిమాండ్.ప్రభుత్వ హాలిడే రోజు మినాదుల్ నబీ పండగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ బే షరతుగా పాఠశాల నడుపుతున్న చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోని దాని గుర్తింపు రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జగిత్యాల కౌన్సిల్ సభ్యులు రేవంత్ డిమాండ్ చేశారు.మండల విద్యాశాఖ అధికారి మేడం కనీసం ఫోన్లు చేసిన తీయడం లేదు కార్పొరేట్ ప్రవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న మండల విద్యాశాఖ అధికారనీ తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి మండల విద్యాశాఖ అధికార బాధితుల విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలి.లేనియెల్ల అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మరియు ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

# ప్రజా సేవలోనే పండుగ సార్థకం




- మహబూబ్ నగర్ ఎస్పీ డి. జానకి
- టీ సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 5 :** సేవలోనే పండుగ సార్థకమని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మహబూబ్ నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ టౌన్ లోపమని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ఈద్ మిలాద్-ఉన్-నబీ" పండుగను పురస్కరించుకొని సమాజానికి మేలు చేసే రక్తదాన శిబిరం వంటి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినంద నీయమన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటి దన్నారు. ఒక యూనిట్ రక్తం ద్వారా నలుగురికి ప్రాణం దక్కుతుందన్నారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు పెరిగితే బాగుంటు ందన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ప్రేరణ కలిగిస్తుందన్నారు. మతపరమైన వేడుకలను శాంతి, సామరస్య వాతావ రణంలో జరుపుకోవడమే కాకుండా, సమాజానికి ఉపయోగకరంగా ఉండే విధంగా జరపడం మంచి దన్నారు.ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 350 నుండి 400 మంది రక్తదాతలు పాల్గొని, తమ సేవా మనోభావాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్, సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తయ్యబ్ బష్వర్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి నటరాజ్, మరియు పెద్దఎత్తున రక్తదాతలు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది



**మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**

**నేటిసాక్షి, రాయికల్ :** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని , ఆ భవిష్యత్తు ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10 మంది ఉపాధ్యాయులను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. భారతరత్న అవార్డు గ్రహీత,మాజీ రాష్ట్రపతి డాక్టర్సర్వేపల్లి రాధాకృష్ణన్చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని అలాంటి ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,డిసి బత్తిని భూమయ్య,కోశాధికారి బెక్కెం తిరుపతి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,ఆడెపు రాంప్రసాద్,ఎర్ర సుమన్,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్,ఉపాధ్యాయులు కుంభాల శ్రీనివాస్,రాపర్తి నర్సయ్య,కడకుంట్ల అభయ్ రాజ్,బెజ్జంకి హరికృష్ణ,ఆడెపు సుజాత,మచ్చ చంద్రకళ, ధ్యావన పెల్లి సురేందర్, పుర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# వర్ధంతి వేడుకల్లో హనుమంతు కు ఘన నివాళులు



- పాత్రికేయులుగా సమాజానికి విశేష సేవలు అందించాడు.

**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 05 :** లింగాల మాజీ ఉపసర్పంచ్ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు మాజీ ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జి సి హనుమంతు రెండవ వర్ధంతి వేడుకలను ప్రజాసంఘాల నాయకులు పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు పూలమాలవేసి నివాళులర్పించారు ప్రజా సంఘాల నాయకులు పాత్రికేయులు సిపిఎం పార్టీ కార్యదర్శి సామన్న ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జి శివప్ప పాత్రికేయులు జి.చంద్రయ్య గోవిందు మోషే వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు ఎస్ఆర్ రమణ కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల రాజు రాయలసీమ మాల మహానాడు అధ్యక్షు లు కలబండి అంకన్న లు మాట్లాడుతూ హనుమంతు ఓ సామాన్య కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో బాల్ బ్యాడ్మింటన్ ఆటవైపు మొగ్గుచూపి అంచలంచలుగా జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయికి ఎదిగి నేషనల్ గేమ్స్ పాల్గొని అందరు మనల్ని పొందిన వ్యక్తి అని అన్నారు వామపక్షాల ఉద్యమాలకు ఆకర్షితులై లింగాల గ్రామంలో అనేక ఉద్యమాలు పాల్గొని రైతు విద్యుత్తు ఉద్యమంలో కూడా సైతం పాల్గొని హైదరాబాదులోని బషీరాబాగ్ పోరాటంలో పాల్గొన్న వ్యక్తిని అన్నారు లింగాల గ్రామము ఉప సర్పంచ్ గా ప్రజాశక్తి పాములపాడు పాత్రికేయులుగా ప్రజాశక్తి ఆత్మకూరు డివిజన్ ఇన్చార్జిగా పనిచేసే ఎంతో మందికి సుపరిచితుడు రా ఉంటూ అనేక సందర్భాలలో లౌకికవాద శక్తులతో కలిసి పని చేశారని కొనియాడారు ఆయన రాజకీయ నాయకులతో ఎంతో సన్నిహితంగా మెలిగారని ఈ ప్రాంత ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు నాయకులతో రాజకీయ నాయకుల ఎంతో అనుబంధంగా మెలిగారని నాయకుల సంబంధాలను కొనసాగించారని అన్నారు అందరికీ సుపరిచితురుగా సమస్యల పట్ల స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. వామపక్షాల భావాలు కలిగిన హనుమంతు అధికారపక్షం ప్రతిపక్షం వామపక్షాలను ఏకతాటిగా నడిపించేందుకు ఒక తాటిపై నడిపించేందుకు సమన్వయంగా పనిచేసిన వ్యక్తిగా ఉన్నారని అన్నారు ఆయన సేవలను కొనియాడారు ప్రజాసంఘాల నాయకులు పాత్రికేయులు ఆయన స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు అనంతరం ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు కామ్రేడ్ హనుమంతు వర్ధంతి సందర్భంగా బ్రెడ్డు ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు బాల యేసు జాన్ బాబు భేతి పుల్లయ్య పాల్గొన్నారు

# ఘనంగా కోదండ రామాలయ గణేష్ నిమజ్జనం

- మట్టిగణపతి ని పూజించుకుందాం
- పర్యవరాణాన్ని కాపాడుకుందాం
- ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక రెడ్డి కాలనీ కోదండ రామాలయంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక శాసనసభ్యులు బిఎల్ఆర్ మాట్లాడుతూ, ప్రమదగణాలుకు అధిపతి అయిన వినాయకుని పూజించుకోవడం వల్ల మనం చేసే అన్ని పనులలో విఘ్నాలన్ని తొలగిపోయి ఆ వినాయకుడి ఆశీస్సులతో, నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకుంన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ మట్టి గణపతి పూజలు చేసి, పర్యావరణాన్ని కాపాడాలని దేశ ప్రజలందరికీ మన మిర్యాలగూడ నియోజకవర్గం ఆదర్శప్రాయంగా ఉండాలని, ఈ కోదండ రామాలయంలో పెట్టేటటువంటి గణపతి మట్టి విగ్రహాన్ని ఆలయంలోని అభిషేకాలు చేయడం చాలా బాగుందని, ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ గణపతి నిమర్జనం కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, భాద్రపద శుద్ధ చవితినాడు వచ్చే ఈ వినాయక పుట్టినరోజు కార్యక్రమాన్ని దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడుపుకోవాలని, ఈ వినాయక చవితి పండుగను ఎలాంటి వివాదాలు లేకుండా మతసామరస్యంతో మనమందరము జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, గుడిపాటి నవీన్, రంగారావు, మందడి రవీందర్ రెడ్డి, తాళ్ల వెంకట్ రెడ్డి, దేశిడి కిషోర్ రెడ్డి, సంఘసంస్కర్త రంగా శ్రీధర్, గోపి, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గార్లపాటి పండిత్ రెడ్డి, బొజ్జమోహన్ రెడ్డి, మోహన్ రామ్ రెడ్డి, బండారు నరసింహ, నామిరెడ్డి, రమేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి, పసుపులేటి రాజు, ఓరుగంటి శివ, సముద్రాల మదన్ కుమార్ మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలి



- తెలంగాణ రైతు సాయుధ పోరాట ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ పిలుపు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలంటూ సిపిఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 11 నుంచి 17 వరకు ప్రతి గ్రామం, మండలం, జిల్లా కేంద్రాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.

## రైతాంగ పోరాటాల చరిత్ర

శుక్రవారం కోరుట్ల లోని ప్రభాకర్ భవన్‌లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ–కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం రాకముందే సిపిఐ పార్టీ ఏర్పడి శతాబ్దం పూర్తి చేసుకుంటోందని పేర్కొన్నారు. 77వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సందర్భంగా నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మగ్గం మోహినుద్దీన్, ఆరుట్ల కమల రామచంద్రారెడ్డి, బొమ్మగాని ధర్మబిక్షం, రాజ్ బహదూర్ గౌడ్ వంటి నాయకులు పోరాటం నడిపారని గుర్తుచేశారు.

## అమరుల త్యాగం

ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య, అనవభేరి ప్రభాకర్, షోయాబుల్లా ఖాన్, షేక్ బందగి, చాకలి ఐలమ్మ వంటి వీరులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. మొత్తం 4,500 మంది అమరులయ్యారని, దాదాపు 10 లక్షల పేదలకు భూములు పంచబడ్డాయని, 3,000 రజాకార్ల పాలన నుండి గ్రామాలు విముక్తి పొందాయని వివరించారు.

## చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీపై విమర్శ

1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని గుర్తుచేశారు. అయితే బీజేపీ ప్రభుత్వం ఈ పోరాట చరిత్రను హిందూ–ముస్లిం కోణంలో వక్రీకరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఈ ఉత్సవాలు నిర్వహించాలని, పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాజకీయ భవిష్యత్తు భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## సురవరంకు ఘన నివాళి

ముందుగా సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, మాజీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, నాయకులు ఎర్దండి భూమయ్య, సుతారి రాములు, మహమ్మద్ మౌలానా, ఎండి ముఖ్రిమ్, మహమ్మద్ ఉస్మాన్, కొక్కుల శాంత అన్నం, రాధా,మాడిశెట్టి కిరణ్, కొండ రాజయ్య, శనిగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధైర్య పడొద్దు-ఎమ్మెల్యే ఏలూరి

- బర్లీ చివరాకు వరకు కొనుగోలు చేస్తాం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** బర్లీ పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులెవ్వరు ఆధైర్యపడవద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, కొనుగోలు చేసిన నిల్వలకు సరిపడ గోడౌన్ సౌకర్యం లేకపోవడం వల్ల ప్రక్రియ కొంత ఆలస్యంగా జరుగుతుందన్నారు. అందుబాటులో అన్ని అవకాశాలు,వనరులను ఉపయోగించుకుంటూ, కొనుగోలు చేసిన పంటను నిల్వచేసేలా సుదూర ప్రాంతాల్లో ఉన్న గోడౌన్లను సైతం వినియోగిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈనెలాఖరులో బర్లీ కొనుగోలు ప్రక్రియ ఆగుతుందని, రైతుల్లో అపోహ నెలకొందని ప్రతి రైతు చివరాకు పంట కొనుగోలు చేస్తే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రైతులు బర్లీ కొనుగోలు విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత వారం రోజులుగా ముఖ్యమంత్రి కార్యాలయం, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు గోడౌన్ సౌకర్యం, కొనుగోలు చేసిన బర్లీ నిల్వపై నిరంతరం పనిచేస్తుందన్నారు. రైతులెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు.



# గొల్లగూడలో ఘనంగా గణనాధుని లడ్డు వేలం



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ళ నియోజకవర్గం లోని చేవెళ్ల మండల పరిధి గ్రామాల్లో గణనాథుల నిమజ్జనాలు, లడ్డూ వేలం పాటలు జోరుగా సాగాయి. గొల్లగూడ గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడి మొదటి లడ్డూను గ్రామానికి చెందిన చెవుల నర్సింలు రూ. 1.22 లక్షలకు కైవసం చేసుకున్నాడు. రెండో లడూన్డు పసులాది మన్మోహన్ గౌడ్, సాయి మోహన్ గౌడ్ రూ. 70 వేలకు దక్కించుకోగా, ఫైల్ భాస్కర్ రూ. 40 వేలకు మూడో లడ్డూను కైవసం చేసుకున్నాడు. కార్యక్రమంలో ఆశన్నల మహేష్, ముకుందం గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీశైలం, చెవుల శ్రీను, దోసాడ హనుమంతు, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ చెవుల శంకరయ్య, వైస్ చైర్మన్ తూర్పు కృష్ణ, మహేందర్, సత్యం, శంకర్, గురు ప్రసాద్, శ్రీశైలం, కుమార్, విజయ్, మహేందర్, శ్రీనివాస్, మహేందర్, శశివర్ధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు సన్మానం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** వాసవి క్లబ్ ఫౌండర్ కేసి గుప్తా జయంతి పురస్కరించుకొని వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా, వాసవి క్లబ్ రీజియన్ 2 కపుల్స్ క్లబ్, డైమండ్ క్లబ్, వనితకు వందనం, వాసవాంబ యూత్ మిర్యాలగూడ, జస్టిస్ అడ్వకేట్ క్లబ్ మిర్యాలగూడల ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ నెల 6 (శనివారం) రోజున జర్నలిస్ట్ డే సందర్భంగా జర్నలిస్ట్ వృత్తిలో ఉత్తమ సేవలందించిన వారి సేవలను గుర్తించి సీనియర్ జర్నలిస్టులు రంగా శ్రీనివాస్, ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, బొంగారాల మట్టయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీలు మిట్టపల్లి విజయభాస్కరరావు, విద్యాసాగర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు, వనిత యూత్ వాసమాంబ ప్రెసిడెంట్ సామ హర్షిణి వనిత, వందనం ప్రెసిడెంట్ మందాళపు బాలమణి, వికేఎస్పి ప్రెసిడెంట్ గట్టు రమేష్, బాహుబలి క్లబ్ ట్రెజరర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో అపోలో ఫార్మసీ ప్రారంభం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 5 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడలో నూతనంగా అపోలో ఫార్మసీ ఓపెనింగ్ చేయబడింది. ముఖ్యఅతిథిగా ధన్వాడకు చెందిన రాములు శెట్టి టైలర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. రాములు శెట్టి శ్రీనివాస్ గౌడ్ లకు అపోలో ఫార్మసీ వారి ఆధ్వర్యంలో శాలువులతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాములు శెట్టి రాయల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అపోలో ఫార్మసీ ఓపెనింగ్ చేయబడింది.

# తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మనోహర్ రావు కన్నుమూత

## చందుర్తి మండలంలో విషాదఛాయలు...

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మనోహర్ రావు ఇకలేరు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని తన నివాసంలో గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. తిమ్మాపూర్ సర్పంచిగా వరుసగా 6 సార్లు ఎన్నికై గ్రామాభివృద్ధికి విశేష సేవలందించారు. అలాగే చందుర్తి సింగిల్ విండో చైర్మన్‌గా వ్యవసాయరంగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దాదాపు 25 సంవత్సరాల క్రితం మూడపల్లి ప్రాంతంలో నక్సల్స్ జరిపిన కాల్పుల నుంచి చాకచక్యంగా బయటపడి ప్రాణాపాయం తప్పించుకున్నారు. మనోహర్ రావు మృతితో తిమ్మాపూర్ గ్రామంతో పాటు మొత్తం మండలంలో విషాదఛాయలు నెలకొంది. గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, ప్రజలు ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతున్నారు.

# జి ఓ నంబర్ 99 ద్వారా మాలలకు అన్యాయం



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి. సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా కన్వీనర్ నీరటి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం అన్నిగ్రామాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి జి ఓ నంబర్ 99 ద్వారా మాలలకు అన్యాయం జరుగుతుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలాలను అణిచివేస్తున్నారు. జిఓ నంబర్ 99 రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 08.09.2025 వ రోజున రాష్ట్రంలోని 119 శాసన సభ్యుల క్యాంపు ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల మాలలు అధిక సంఖ్యలో వేములవాడ శాసన సభ్యుల క్యాంపు ఆఫీస్ ముట్టడికి తేదీ 08.09.2025 వ రోజున ఉదయం గం 11.00 లకు హాజరు కావాలని కోరుచున్నాము.ఇట్టి కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నీరటి. శ్రీనివాస్ నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల. కమలాకర్ చందుర్తి మండల కన్వీనర్ ఆశీనిపర్తి. ఏసుకుమార్ ఉపాధ్యక్షులు గంధం. ప్రదీప్ అన్ని గ్రామాల అధ్యక్షులు బత్తుల. శ్రీనివాస్ పాకనాటి. నవీన్ మాదాసు. స్వామీ మాదాసు. దేవయ్య బండ. శ్రీనివాస్ బండి. ముత్తయ్య బత్తుల. ప్రవీణ్ సంటి. ఏలీయా పురుగుల. సతీష్ అన్నిగ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి దిక్సూచి ఉపాధ్యాయులే!!


## హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (కర్లపాలెం) :**తల్లిదండ్రుల తరువాత ప్రతి ఒక్కరికి మేధస్సును పంచేది, బావితరాలకు దిక్సుచిగా వ్యవహరించేది ఉపాధ్యాయుడు మాత్రమేనని హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు అన్నారు.కర్లపాలెం హైవెండ్ హైస్కూల్ లో గురుపూజోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.హైవెండ్ లోని ఉపాధ్యాయులను దుశ్శాలువా పులజుల్లలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, స్వీట్స్ ,పండ్లను అందచేశారు.గురుపూజోత్సవం సందర్భంగా కుర్చీలాట,తాడు లాగుడు పందెం పోటీలను ఉపాధ్యాయులకు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంను ఛైర్మెన్ ఉదయచంద్రరావు, డైరెక్టర్లు వెంకటజ్యోతి, చాందిని,ఆంజనేయ ప్రసాద్ లు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ,జరీనా, షర్మిల, అనూష,సుమలత,వినిత,రజియా ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# “ప్రతిభకు పట్టం”

## మందపాటిని ఘనంగా సన్మానించిన జిట్టా, యెలిశెట్టి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (బాపట్ల టౌన్) :** అంకితభావంతో క్రమశిక్షణ గల కార్యకర్తగా బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడుతూ పార్టీలో గుర్తింపు తెచ్చుకొని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆశీస్సులతో రాష్ట్ర నాటక కళాపరిషత్ డైరెక్టర్ గా ఎన్నిక కాబడిన సోదర సమానుడు, తమ్ముడు మందపాటి ఆంద్రేయ ను శుక్రవారం ఘనంగా సన్మానించి స్వీట్స్ అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, మరియు వారి వియ్యంకులు, బాపట్ల ప్రముఖ ఎక్స్పైడ్ డీలర్ యెలిశెట్టి మాధవ రావు (మధు)...ఈ సందర్భంగా జిట్టా మాట్లాడుతూ భవిష్యత్తులో మందపాటి ఆంద్రేయ ఉన్నత శిఖరాల అధిరోహించాలని, ఎన్నిక కాబడిన పదవికి సంపూర్ణ న్యాయం చేయాలని, పార్టీ కి, పదవికి మరింత మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# అధిక వర్షాలు..సస్యరక్షణ చర్యలు

- వివిధ పంటల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి
- ఏవో మోహన్




**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్5 :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంట పొలాల్లో నీరు నిలుస్తుంది. నీరు అలాగే నిల్వ ఉంటే పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీంతో రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి పంటలను కాపాడుకోవాలని తొగుట మండల వ్యవసాయ అధికారి మోహన్ సూచించారు.పత్తి పంటలో ప్రస్తుతం పత్తి పంట పూత, పిందె కాయ వృద్ధి దశలో ఉంది. నేల ద్వారా వ్యాపించే ఎండు తెగులును నివారించడానికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా రెండు గ్రాముల కార్బెండిజం మ్యాన్కోజెబ్ కలిగిన శిలీంధ్ర నాశనని నీటిలో కలిపి మొక్క మొదళ్ళ తడిచేలా వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. వర్షం తగ్గిన తరువాత మురుగునీటిని పొలం నుంచి తీసేసి పంట తర్వగా కోలుకోవడానికి 19-19-19 లేదా 13-0-45 లేదా యూరియా పది గ్రాములు లీటర్ నీటికి కలుపుకుని వారం రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారీ చేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరానికి 25 కిలోల యూరియా 15 కిలోల పోటాష్ ను పైపాటుగా 20 రోజుల నుండి40 రోజుల వయసున్న పంటకు అందించాలి. ఆయిల్ ఫామ్ లో.ఆయిల్ ఫామ్ పంటలో నల్ల కొమ్ము పురుగు ప్రధాన సమస్యగా ఉంది. ఇది కుళ్లిన ఆకులపై గుడ్లు పెట్టి ఎనిమిది నుంచి పదకొండు రోజుల్లో లార్వా దశకు చేరి ఆకుల మట్టలపై కాండం భాగంలో రంధ్రాలు చేసి కణజాలాన్ని తింటుంది. ఇలా చేయడం వల్ల ఎదిగిన ఆకులు వి ఆకారంలో ఏర్పడుతాయి. వీటి నివారణకు లింగార్షక బుట్టలు అమర్చుకోవడం ఈ నల్ల కొమ్ము పురుగు రెక్కల పురుగుని ఆకర్షింప చేసి నాశనం చేయడం వల్ల వీటి సంతతిని ఆరికట్టవచ్చు.

### మొక్కజొన్న పంటలో...

ప్రస్తుతం మొక్కజొన్న కాయదశలో ఉంది. అధిక వర్షాల వల్ల బ్యాక్టీరియా కాండం కుళ్లు తెగులు సోకింది.వీటి నివారణకు 35 శాతం క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పౌడర్ ను ఎకరానికి నాలుగు కిలోల చొప్పున పొలంలో సాళ్ల వెంట వేసుకోవాలి. ఆకుమాడు తెగులు ఆశించిన మొక్కలో మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఐదు గ్రాముల 19-19-19 లేదా 20 గ్రాముల డిఏపిని లీటర్ నీటికి కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి.

### వరి పంటలో....

అధిక వర్షాలకు వరి పైరులో పాముపొడ కాండం కుళ్లు తెగులు ఆశించే అవకాశం ఉంది. వీటి నివారణకు వాలిడామైసిన్ రెండు మిల్లి లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. కాండం కుళు తెగులు ఆశించిన పంటలో హెక్సాకొనజోల్ 2మి.లీ లీటర్ నీటికి లేదా కార్పెండజిం వన్ గ్రాము లీటర్ నీటికి కలిపి ఏడు పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిలకల మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి. నీటి ముంపునకు గురైన వరి పొలాల్లో సల్ఫైడ్ దుష్ప్రభావం ఆశించడానికి అనుకూల పరిస్థితులు కనబడుతున్నాయి. దీని గమనించిన రైతులు వరి పంటలో మొక్కల వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి వేయాలి. అదే విధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకు ఆరబెట్టి మళ్లీ నీరు ఇవ్వాలి.

# ఉపాధ్యాయులు జ్ఞాన ప్రదాతలు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :**ఉపాధ్యాయులు విద్యార్థుల గొప్ప భవిష్యత్తుకు సోపానాలవంటి వారని, వారు జ్ఞాన ప్రదాతలని కెవిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కెవిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన దేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఐ.క్యు.ఎ.సి., ఎన్.ఎస్.ఎస్. మరియు తెలుగు శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాధాకృష్ణన్ గారి సేవలను స్మరించుకుంటూ, సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని, తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువులు మన జీవితాన్ని సార్థకంగా మార్చే జ్ఞానం అందిస్తారని తెలిపారు. అందుకే భారతదేశంలో గురువు స్థానం అత్యంత ఉన్నతమైనదిగా పరిగణించబడుతుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థి జీవితానికి మార్గదర్శకులని, మంచి ఆచరణ, ఆలోచనల మార్గాన్ని చూపి, విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చి దిద్దడంలో వారి పాత్ర కొనియాడదగినదని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్ జాతి నిర్మాతలు కనుక వారు బాధ్యతాయుతంగా ప్రవర్తి%శీ%చి దేశ పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గురువులకు గౌరవించడం మన సంప్రదాయం అంతేకాక ప్రతి విద్యార్థి తన గురువులను గౌరవించాలని, ఎందుకంటే వారు విద్యార్థుల భవిష్యత్తుని నిర్మించే కర్మయోగులని తెలిపారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన అనంతరం జరిగిన ఈ కార్యక్రమ0లో సీనియర్ అధ్యాపకులు నాక్ సమన్వయకర్త నాగరాజు, అధ్యాపకులు శివకృష్ణ, రవిందర్, ఎన్.సి.సి. సి.టి.ఓ. నరేష్ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

- దేశ ప్రజలకు జీఎస్టీని తగ్గించి దసరా దీపావళి మోదీ కానుక ఇచ్చాడు



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి ప్రజలకు రైతులకు మహిళలకు యువతకు మరియు దేశంలోని అనేక వర్గాల ప్రజలకు తక్కువ ధరకు నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో జిఎస్టి ని తగ్గించి భారత దేశ చరిత్రలో అతిపెద్ద పన్ను సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ కు భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ తరపున మనస్ఫూర్తిగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోచిట్టి రాకేష్, మండల కార్యదర్శిలు బద్దం తిరుమల్ రెడ్డి, కొక్కుల నరేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు మొత్కపాల్లి రాజశేఖర్, శక్తి కేంద్రం ఇంచార్జి, కూతురు మహేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, చిర్రం తిరుపతి, సిరికొండ, తిరుపతి, మేడి శెట్టి శ్రీహరి, బందెల వెంకటేష్, సీనియర్ నాయకులు అంబల శ్రీకాంత్, బోరుగాయ తిరుపతి, నేతి కుంట బాలు రాజు, గంగరాజాం అశోక్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

# త్వరలోనే మూడపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం



- కమ్యూనిటి భవన నిర్మాణనికి భూమి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** త్వరలోనే మూడపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు వారు మాట్లాడుతూ కమ్యూనిటీ భవనాలు పలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమనికి పాటుపడుతుందని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు మూడపల్లి గ్రామంతో తనకు 1995 నుండి అనుబంధం ఉందని తెలిపారు..మూడపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.మూడపల్లి-హన్మజిపేట, ఎనగల్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణము కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
6 సెప్టెంబర్ 2025


# తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారు




- తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్.

**నేటి సాక్షి వికారాబాద్ :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేషానికి ముఖ్య స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యేలు అతిదిగా పాల్గొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాద్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాటాడుతూ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ కి నివాళులు అర్పించారు.రాధాకృష్ణన్ ఆంధ్రా, బెనారస్ విశ్వ విద్యాలయాలకు వైస్ చాన్సలర్ గా కూడా పనిచేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గౌరవించి వారి జన్మధినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ , తల్లిదండ్రుల తరువాత స్థానం గురు వులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు.ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు .సమాజానికి ఉపయోగపడే విదంగా విద్యార్ధులను తయారు చేసేది ఉపాద్యాయులని , గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం కలిగింది.సమాజ నిర్మాతలు, మార్గ దర్శకులు ఉపాధ్యాయులు.విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాద్యాయులే. నేను, జిల్లా కలెక్టర్, యస్ పి , ఉన్నతాధికారులు అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమే. మాకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే జ్ఞానం, ఇందులో సుమారు ఇరవై లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులు పగలు, రాత్రి కష్టపడుతున్నారు, భవిష్యత్తు తరాలు బాగుండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.ఈ ఏడాది బడ్జెట్లో 23 వేల 108 కోట్ల రూపాయలు కెటాయించారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇవ్వడానికి టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో రాష్ట్రంలోని ఐటి ఐ లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ గా అభివృద్ధి చేశారు. అందులో మన వికారాబాద్, మర్పల్లి ఐటిఐ కాలేజ్ లు కూడా ఉన్నాయి.పదేళ్ళ తరువాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచి,ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చాకనే మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు.గతంలో యూనివర్సిటీలకు విసీ లు లేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రజా ప్రభుత్వం వచ్చాక అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమించింది. ఈ రెండింటిని ఉపయోగించుకుని జీవితంలో అత్యున్నత శిఖరాలకు ఎదగడం విద్యార్థుల బాధ్యత విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వికారాబాద్ జిల్లాకు సంబంధించి ఉపాధ్యాయులు కష్టపడి వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను తీసుకురావాలని కోరారు.రాష్ట్ర ఖజానా పరిస్థితులు మెరుగైన తరువాత ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అధ్యాపకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు దగ్గరుండి చదువు చెప్పి పై చదువులకు ప్రోతహిస్తూ తల్లి తండ్రుల తర్వాత ఉపాధ్యాయుల దే బాద్యత తీసుకున్తున్నరన్నారు.చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణ ఉపాద్యాయ వృత్తి నుండి రాష్ట్ర పతి స్తాయి వరకు ఎదగడం లో ప్రత్యేక మైన స్తానం ఉపాద్యాయులదే నని, మాడల్ స్కూల్స్ గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పరిగి శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో ఉత్తమ ఉపద్యాయులుగా 50 మందికి సన్మానం అవార్డ్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. ఎస్సి, ఎస్ టి, బిసి, మైనార్టీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పుకు ఉపాద్యాయులే మఖ్యమని , ఈ సందర్బంగా అందరికి అభినందనలు తెలిపారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాద్యాయులకు శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుకా దేవి, మండల విద్యాదికారులు, ప్రదాన ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ నెరవేర్చాలి



- వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల,పెన్షన్లు వెంటనే పెంచాలి.
- ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ.
- పి. ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రం లో నీ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ టైమ్ లో ఇచ్చిన హామీ వికలాంగులకు 6వేలు, వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 4వేలు పెన్షన్ వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడిచిన పెన్షన్ హామీ ఇంకా నెరవేర్చలేదన్నారు... సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బారి మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది అని అన్నారు..కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంపు పై నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో బారి ఉద్యమాలకు పిలుపునిస్థమనీ ఎమ్మార్పీఎస్ ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, పరిగి నియోజకవర్గం ఇంచార్జి గుట్టకింది రవి కుమార్ మాదిగ, వి ఎచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు వెంకటయ్య,ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, జిల్లా మహిళా నాయకులరాలు పుష్పరాణి మాదిగ, సునీత, వికారాబాద్ మండల ఇంచార్జి చిడిగిద్ద కిష్టన్న మాదిగ,కో ఇంచార్జి శ్రీనివాస్ మాదిగ,చేయుత పెన్షన్ దారుల జిల్లా ఉప అధ్యక్షురాలు సుశీల, వికారాబాద్ మండల మహిళా ఇంచార్జి పద్మమ్మ, ఎమ్మార్పీఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ,కోటపల్లి మండల ఇంచార్జి భరత్ మాదిగ, బంటారం మండల అధ్యక్షుడు శ్రీశైలం మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, సీనియర్ నాయకుడు లాజర్ మాదిగ, అనంతయ్య మాదిగ, రత్నం మాదిగ, రాజేందర్, ఒంటరి మహిళలు మణెమ్మ, సావిత్ర, నిర్మల, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణం కాపు కళ్యాణ మండపంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తో కలిసి బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రారంభించారు. 33 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పురస్కారాలతో పాటు సన్మానం చేశారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినూత్నమైన ఆలోచనలతో విద్యాబుద్ధులు అందించి దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయులేనన్నారు. రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయుడన్నారు. దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. చిన్నపిల్లలకు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, సామాజిక స్పృహ వంటి అంశాలపై అవగాహన కల్పించి మంచి పౌరులనుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు గారు,చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత,ఆర్ .డీ.ఓ గ్లోరియా , డీఈవో పురుషోత్తం ,సమగ్ర శిక్ష అభియాన్ ,ఏపీసి నాగిరెడ్డి , వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం చింతాయపాలెం రాళ్ళ చెరువు వద్ద ఇరువురు నిరు పేద కుటుంబాలకు 20 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మోహిద్దీన్ బేజ్ ,బాల సుబ్రహ్మణ్యం,మాజీ కో ఆప్షన్ సభ్యులు బాష,షేక్ ఇబ్రహీం,షేక్ బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం

సామాజిక వేత్త, డా. జాడి రాజు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం వున్నదని సామాజికవేత్త డాక్టర్ రాజు,బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ లు అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ భవన్ లో ఎస్సీ, ఎస్టీ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిటైర్డు అధ్యాపకులు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. సన్మాన గ్రహీతలు కేవలం విద్యార్దులను తీర్చిదిద్దడమే కాకుండా సామాజిక చైతన్యానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. అనంతరం మాజీ డైట్ అధ్యాపకులు సైదులు, ఉపాధ్యాయులు చంద్రయ్య, చందు, అంజయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో-కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళి యాదవ్, గోపి నాయక్, సిరసాల శ్రీనివాస్,రాష్ట నాయకులు కొలా సైదులు, బాసని గిరి, నాగభూషణం, దుర్గయ్య, సుధాకర్, మహేష్ గౌడ్, ఎల్లయ్య, ఎర్రయ్య, మధుసూదన్, నాగరాజు, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులు స్త్రీకి సౌభాగ్యానికి సాంప్రదాయాలకు ప్రతీక

గ్రామాల్లో గాజుల సందడి



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్: మహిళలు గాజులు ధరించడం అనేది భారతీయ సంస్కృతిలో సౌభాగ్యం ఆరోగ్యం సాంప్రదాయాలకు ప్రత్యేక అని మహిళామణులు అన్నారు.గ్రామాల్లో పల్లె సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా గాజుల పండుగ సందడి ఇప్పుడు కొత్త ఉత్సాహాన్ని సంతరించుకుంది. రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో చిన్నా- పెద్ద అనే తేడా లేకుండా మహిళలు,చిన్నారులు ఒక చోట చేరి వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు రంగురంగుల గాజులు వేసుకొని సంస్కృతి ప్రతిబింబించేలా పసుపు, కుంకుమలు అందించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అనంతరం పూర్వ కాలంలో గ్రామాల్లో ఆడే ఆటలు ఆడుతూ కనివిందు చేస్తూ ఉల్లాసంగా ఉత్సాహభరితంగా గడిపారు.చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు ఒకరికొకరు గాజులు వేసుకొని పల్లె సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు.

# జీఎస్టీ ల తగ్గింపు దేశ చరిత్రలో చరిత్రాత్మకం

- పేదల, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపిన మోదీ....
- కూసుమంచి మండలం బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి..



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 5:** 56 వ వస్తూ సేవల పన్నుల మండలి సమావేశంలో మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పేదల మధ్యతరగతి కుటుంబాలకు , రైతులకు వరంగా మారనున్నాయనీ అన్నారు కూసుమంచి మండలం బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణ ప్రజలకు ముందే బతుకమ్మ, దసరా పండుగ వచ్చిందినీ హర్షం వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పన్నుల రూపంలో ప్రజల నుండి డబ్బులూ కొల్లగొట్టి వారి జీవితాలు చీకట్లోకి నెట్టింది.మొన్నటివరకు జీఎస్టీ బిల్లులు పైన రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పన్నులు తగ్గింపు చేస్తే జీర్ణించుకోలేక రాష్ట్రాలకు తీవ్ర నష్టం అంటూ మళ్ళీ కొత్త పాట ఎత్తుకోవడం దురదృష్టకరం అన్నారు. కానీ నేడు మోడీ ప్రభుత్వం 2017, జూలై 1, నుండి తీసుకువచ్చిన వస్తూ సేవల పన్నుల బిల్లు భారత దేశంలో ఒక ఆర్థిక విప్లవం తీసుక వచ్చింది.ముఖ్యంగా 56 వ వస్తూ సేవల పన్నుల మండలి సమావేశంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతమైన పేద, మధ్యతగతి , రైతులకు ఉపయోగపడే నిర్ణయాలుగా చెప్పవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం లేచినప్పటి నుంచి ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి రాత్రి పడుకునే వరకూ ఉపయోగించే దాదాపు అన్ని రకాల వస్తువుల పైన న్నులు తగ్గింపు పేద ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయం.ఏకంగా 28% శ్లాబ్ ను తీసివేసి అందులోని వస్తువులను 18% శ్లాబ్ లో మరియు 12% శ్లాబ్ ను తీసివేసి వాటిని 5% శ్లాబ్ లో చేర్చడంతో పాటు చాలా వస్తువుల పైన జీరో శాతం పన్నులు వుండటం పేద ప్రజలకు పెద్ద ఊరటనిస్తుంది.ముఖ్యంగా రైతులు ఉపయోగించే పరికరాల పన్నులు 18% మరియు 12% వున్న వాటిని 5% శ్లాబ్ లో చేర్చడం రైతులకు ఎంతో మేలు చేస్తుంది. అదేవిధంగా ఆరోగ్య సంరక్షణ లో వ్యక్తిగత, ఆరోగ్య బీమా పాలసీ ల పైన 18% వున్న పన్నులను పూర్తిగా ఎత్తివేసి జీరో శాతం చేయడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో 1200 సీసీ లోపు అన్ని రకాల కార్ల పైన 28% పన్నులను 18% శ్లాబ్ లో చేర్చడంతో మధ్యతరగతి ప్రజలు ఎంతో లబ్ధి పొందుతారు. ఈ విధంగా 56 వ జీఎస్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక మైలురాయి గా నిలిచిపోతుంది. అన్ని రంగాల వారు లబ్ది పొంది వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు మోడీ నేతృత్వం లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు.

# ఫస్ట్ మేయర్.. లాస్ట్ బర్త్డే... అట్ హర్ ఛాంబర్

- పరీక్ష కోసం బర్త్డే పార్టీ
- అధికారులు ఆలస్యంగా హాజరు
- ప్రజా ప్రతినిధులు గైర్హాజరు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి,సెప్టెంబర్ 5 : ఆమె సౌమ్యులు.. వివాదరహితులు... అందరి మనిషి... చిరునవ్వు ఆమె సొంతం... సాయం ఆమె లక్ష్యం... అందరిలో కలసిపోయే తత్వం ఆమె సొంతం... ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి మహానగరం మొదటి మేయర్ శిరీష మొదటి కిరీటం పెట్టుకున్న మహిళ... ఎల్లప్పుడూ చిరునవ్వుతో స్వాగతించే డాక్టర్ మేయర్ శిరీష తిరుపతి నగర కార్పొరేషన్ కార్యాలయ తన చాంబర్లో పుట్టినరోజు వేడుకలను నిర్వహించగలచి శుక్రవారం ఉదయం 10 గంటలకు తన చాంబర్ కు చేరుకున్నారు. ప్రస్తుత ప్రతిపక్ష వైకాపా మేయర్ గా ఉన్న ఆమె తన పుట్టినరోజు వేడుకలను తన ఛాంబర్ లో పరీక్ష నిమిత్తం నిర్వహించదలచినట్లు సమాచారం. ప్రజా ప్రతినిధులు ఎవరు రాకపోగా కార్పొరేషన్ అధికారులు సైతం ఆలస్యంగా రావడం పుష్పగుచ్చాలతో ఆమెను అభినందించడం జరిగింది. పనుల కోసం పరుగులు తీసే కూటమి నేతలు హాజరు కాకపోగా, అధికారంలేని వైకాపా నేతల సైతం హాజరు కాలేదు. అవకాశవాదులు మాత్రం ఆలస్యంగా హాజరై తమ తమ మొక్కుబడి అభినందనలు తెలియజేశారు. తన చాంబర్ కు ఆమె సకాలంలో చేరుకున్నప్పటికీ అవకాశవాద అధికారులు మొక్కుబడిగా శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి నాయకుల ఒక్కరు కూడా హాజరు కాకపోవడం విశేషం. ఆమె పరీక్ష కోసమే పుట్టినరోజు వేడుకలను తన ఛాంబర్ లో నిర్వహించినట్లు తెలుస్తోంది. జనవరిలో సంస్థాగత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మొదటి మేయర్ హోదాలో తన చివరి పుట్టినరోజు వేడుకలను ఛాంబర్ లో నిర్వహించగలచి ముందుగానే వివరాలు తెలిపినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు సైతం అవకాశవాదంగా వ్యవహరించడం గమనార్హం. తిరుపతి నగర కార్పొరేషన్ మేయర్ ఛాంబర్ తన పుట్టినరోజు వేడుకలను నామమాత్రంగా జరుపుకున్నప్పటికీ నగర పరిధిలో వివిధ ప్రాంతాలలో ఆమె పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను, వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించింది. గతంలో ఆమెకు ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపిన ఘనపాటి నాయకులు సైతం నేడు కనపడకపోవడం కనిపించింది. ఏది ఏమైనా ఆమె మొదటి మేయర్ గా చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. తన రాజకీయ భవిష్యత్తు కోసమే తన ఛాంబర్ లో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవడం, నగర పరిధిలో ఇతర ప్రాంతాలలో ఘనంగా జరుపుకోవడం చర్చనీయాంశమైంది.

# బీచ్ ఫెస్టివల్ కు భారీగా ఏర్పాటు చేయాలి



- బీచ్ ఫెస్టివల్ ను అంగరంగ వైభవంగా నిర్వహించాలి
- కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వెల్లడి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** బీచ్ ఫెస్టివల్ ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. దక్షిణ భారత స్థాయిలో బీచ్ క్రీడా పోటీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఫెడ్ లైట్ల మధ్య వాలీబాల్, కోకో, బాక్సింగ్, ఫెన్సింగ్ వంటి క్రీడా పోటీలు భారీ స్థాయిలో నిర్వహించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలా జరపాలని ఆయన సూచించారు. సూర్యలంక రామాపురంలో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం 100 ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల కొరకు తెలుగు సినీ రంగం నుండి కళాకారులను పిలిపిస్తున్నట్లు చెప్పారు. మధ్యలో కొంత సరదాగా ఉండడానికి జబర్దస్త్ బృందాల ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. గొప్ప గాయకులు ఈ పోటీలకు హాజరుకానున్నారన్నారు. సినీ రంగ నటులు, కథానాయకురాలు, ప్రముఖుల సైతం ఈ కార్యక్రమానికి వస్తున్నారని వివరించారు. డాన్సర్లు, మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేయాలన్నారు. తీర ప్రాంతంలో బోట్ల ప్రదర్శన, స్పీడ్ బోట్లు, స్పోర్ట్స్ రైడర్స్, గుర్రాలు, ఒంటెలు ప్రదర్శన ఉంచాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. 350 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. వేలాదిమంది కార్యక్రమానికి హాజరయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పర్యటకశాఖ అధికారి నాగిరెడ్డి, ఆర్డీవో గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

**బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**

- సీయం సహాయ నిధి నుండి - రూ. 16,84,405/- విలువ గల చెక్కులు పంపిణీ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** అనారోగ్య బాధ్యతలకు, పేదలకు అండగా సీఎం సహాయనిది ఎంతో ఉపయోగం అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణంలో అర్హులైన 26 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డు భారీ వేలం పాట 32,500



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డు వేలం పాటలలో కాంతాల రాజిరెడ్డి 32,500. రూపాయలు తో దక్కించుకోవడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో కాంతాల కొండల్ రెడ్డి, కిషన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, చింతల శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, స్వామి రెడ్డి, సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు మొన్న తాటికుంట రిజర్వాయర్లో చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి సమక్షంలో డాక్టర్ హర్ష వర్ధన్ గారు గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు, చిన్నారుల లక్కీ ,చైతన్య 20 వేలు రూపాయలు చెక్కులను ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎ సి ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి చక్రధర్ రెడ్డి, గోవిందు, నాగేంద్ర యాదవ్, జనార్ధన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగానగర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం ఉత్సవాలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ పూరెల్ల బాపు :** జగిత్యాల గొల్లపెల్లి రోడ్ గంగా నగర్ లో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమంలో మహిళల కోలాటాలు,పురుష లు,పిల్లల నృత్యాలతో నవరాత్రులు పూజలు అందుకున్న గణపతిని సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేయడం జరిగింది.. నిమజ్జనం రోజు గణేష్ లడ్డూ వేలం నిర్వహించడం జరిగింది.. సామ జైపాల్ రెడ్డి అండ్ ఫ్యామిలీ లడ్డును గెలుచుకోవడం జరిగింది..ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు గడ్డం హనుమంత రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి రేణికుంట నవీన్ కుమార్ మరియు కాలనీ సభ్యులు జైపాల్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేయడం జరిగింది..

# వినాయకులను దర్శించుకున్న బిజెపి నేతలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 5 :** దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మండలం, ఆయా గ్రామాలలో ప్రతిష్టించిన వినాయకులను శుక్రవారం బిజెపి నాయకులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ దోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డిలు వినాయకులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన నాయకులకు ఆయా గ్రామాల మండప నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. స్వామివారి ప్రసాదాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు, పార్టీ ముఖ్యనాయకులు, పదాధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
6 సెప్టెంబర్2025


# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**నేటి సాక్షి : జోగులాంబ గద్వాల (ఎర్రవల్లి) :** ఎర్రవల్లి మండల కేంద్రంలో జై నడిగడ్డ యువత కన్వీనర్ పల్లె రాజు ఘనంగా నిర్వహించడం జరిగింది మన దేశానికి గౌరవం తీసుకువచ్చిన మహనీయుడు, గొప్ప తత్వవేత్త, ఆచార్యులు, భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఈ దేశానికి ఎన్నో సేవలు చేశారు. అలాంటి మహనీయుడి జయంతి వేడుకలు ప్రతి ఒక్కరూ చేయాలి అని పిలుపు నిచ్చారు, వారి జీవిత చరిత్ర యువత కు ఆదర్శంగా ఉంటుంది. కనుక ఆయన జయంతి సందర్భంగా ఎర్రవల్లి మండల కేంద్రంలో జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యా విలువలు, గురువుల మహత్తు, విద్యార్థుల బాధ్యతలు గుర్తు చేసుకొనే ఈ విశేష వేడుకలో ఉపాధ్యాయులు, సామాజిక వేత్తలు, యువకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. పల్లె రాజు మాట్లాడుతూ..... సర్వేపల్లి రాధాకృష్ణ గారి జీవితం అందరికీ ఆదర్శంగా ఉంటుంది, ఆయన ఉపాధ్యాయుడిగా ఎనలేని సేవలు చేశారు, ఆయన భారత దేశానికి ఎన్నో సేవలు చేశారు అని కొనియడారు, వారు మంచి తత్వవేత్త, జ్ఞాని, మంచి దర్శినికుడు అని కొనియాడారు. టీచర్ రవి గారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు కేవలం విద్యార్థుల భవిషతు మార్చడం మాత్రమే కాకుండా సమాజ మార్పులో కూడా భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు మనమంతా కలసి ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని విద్యకు, సమాజానికి అంకితమవుదాం. ఈ కార్యక్రమంలో పల్లె రాజు (జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్), రవి (కూల నిర్మూలన పోరాట సమితి), మల్లేష్ రెడ్డి(సామాజిక వేత్త), రాంబాబు(టీచర్), నాగరాజు, వినోద్ కుమార్ గౌడ్ (రిపోర్టర్), వెంకటేష్ యాదవ్ (జే ఎన్ వై మండల కన్వీనర్), గ్రామ పెద్దలు ఐషర్ ఆంజనేయులు, రామయ్య, కూరగాయల వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, దాసరి చిన్న ఆంజనేయులు, బీసన్న, మక్బూల్, కొండలు, మన్యం కొండల్, ప్రేమ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు...

# క్రీడల్లో తెలంగాణకు పెద్దపీట వేయాలని వినతి

- **జాతీయ క్రీడా శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర స్పోర్ట్స్ మినిస్టర్ డాక్టర్ వాకిటి శ్రీహరి**

**నేటి సాక్షి,నారాయణ పేట సెప్టెంబర్ 5 :** జాతీయ క్రీడా శాఖ మంత్రి మాన్ సుఖ్ మాండవీయను తెలంగాణ రాష్ట్ర క్రీడా యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారు శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడలలో తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ , ఇతర సదుపాయాలు కల్పించాలని కోరారు. ఖేలో ఇండియా ఎనిమిదో ఎడిషన్లో భాగంగా రాష్ట్రంలో స్టేడియాలు, ఇతర క్రీడలకు సంబంధించిన అన్ని సదుపాయాలకు నిధులు తగినంతగా కేటాయించాలని కోరారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చామని, ఇందులో భాగంగా వచ్చే పదేళ్లకు సంబంధించి రాష్ట్రంలో క్రీడాకారులను ఒలింపిక్స్ స్థాయికి తగినట్లు తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ నుంచి ఎంతోమంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి దేశానికి అనేక



పతకాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి క్రీడా పరంగా సాధ్యమైనంతగా సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్లు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. కేంద్రక్రీడా శాఖ మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి



- **గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమెరాలతో నిఘా**
- **జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవం శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనోత్సవానికి 1000 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిచే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.

## సీసీ కెమెరాలతో నిఘా

జిల్లా కేంద్రంలో జరిగే గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో మొత్తం 600 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా కొనసాగిస్తున్నామని ఎస్పీ చెప్పారు. అయన టవర్ సర్కిల్, లద్దా కాజా, తీన్ ఖని, చింతకుంట చెరువు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

## కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్లను ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని ఎస్పీ తెలిపారు. 24 గంటలు నిరంతరం పని చేస్తూ ఎక్కడా ఎలాంటి లోపం చోటు చేసుకోకుండా ముందస్తు ప్రణాళికల ప్రకారం పోలీస్ విభాగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిందన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వివరించారు.

## ప్రజలకు విజ్ఞప్తి

ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు పోలీసుల సూచనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు. స్థానిక గజ ఈతగాళ్లను నిమజ్జన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉంచినట్టు తెలిపారు. అలాగే ఇతర శాఖలతో సమన్వయం సాధించి ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్, రామ్ నర్సింహారెడ్డి, రవి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్ఐలతో పాటు భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో 'ట్రాన్స్‌జెండర్‌లు

- **హైదరాబాద్ తర్వాత 'రెండవ జిల్లా'గా ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్లు**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనోత్సవ భద్రతా బందోబస్తులో 'కొత్తదనం' చోటుచేసుకుంది. ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతల్లో 'తొలిసారిగా–ట్రాన్స్‌జెండర్'లను భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజానికి సమానత్వం, గౌరవం, మర్యాదలను చాటిచెప్పే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నిర్ణయంతో హైదరాబాద్ తర్వాత ట్రాన్స్‌జెండర్‌లను ఇలాంటి కీలక ప్రజా సేవా కార్యక్రమాల్లో చేర్చిన రెండవ జిల్లాగా జగిత్యాల నిలిచింది.



## సమానత్వానికి బాటలు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..'గణేశ్ నిమజ్జనోత్సవంలో ట్రాన్స్‌జెండర్‌లను భాగస్వామ్యం చేయడం వల్ల సమాజంలోని ప్రతి వర్గానికి గౌరవం, మర్యాద కల్పిస్తున్నామనే మంచి సందేశం వెళ్తుంద'ని పేర్కొన్నారు. వివక్షను ఎదుర్కొంటూ తమదైన జీవనశైలితో కొనసాగుతున్న వీరికి సమాజంలో గుర్తింపు లభించేలా ట్రాఫిక్ బాధ్యతల్లో చేర్చినట్టు తెలిపారు.

## ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర

నిమజ్జనోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు 11 మంది ట్రాన్స్‌జెండర్‌లు చేపట్టారు. భక్తులు, వాహనదారులకు సజావుగా రాకపోకలు సాగేందుకు వీరు పోలీసు సిబ్బందితో భుజం కలిపి సేవలు అందించారు.

## రెండవ జిల్లాగా జగిత్యాల గుర్తింపు

హైదరాబాద్‌లో విజయవంతమైన ప్రయోగాన్ని అనుసరించి, రెండవ జిల్లాగా జగిత్యాల పోలీస్‌శాఖ ఈ కొత్త ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం ప్రత్యేకత. దీంతో సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం పెరగడంతో పాటు, ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవప్రదమైన స్థానం కల్పించే దిశగా ముందడుగు పడినట్టు ఎస్పీ స్పష్టం చేశారు.

# పోయి రావయ్యా బొజ్జ గణపయ్య



**నేటిసాక్షి(కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలంలో తొమ్మిది రోజులు కన్నుల పండుగగా జరిగినటువంటి గణేష్ ఉత్సవాలను చిన్న పెద్ద అనే తేడా లేకుండా కులమతాలకు అతీతంగా బొజ్జ గణపయ్యకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క విశిష్టమైన పూజ మరియు తీర్థ ప్రసాదాలతో ఘనంగా పూజించారు మండలంలో కొలువైనటువంటి శివపార్వతుల ముద్దుల తనయుడు ఐన ఆ గణపయ్యకి విశేషమైన దీపాలంకరణలతో అలంకరించి ఆటపాటలతో డబ్బు చప్పుల మధ్య ఈరోజు గణపయ్యకు వీడ్కోలు చెప్పడంలో ప్రజలందరూ మమేకమై ఆడపడుచులతో ఉల్లాసంగా పాల్గొన్నారు ఒక్కొక్క విగ్రహం దగ్గర ఒక్కో రూపాన్ని వేషధారణలతో కోలాటాల మధ్య సాగనంపారు

# ఓడ చెట్టు మహా గణనాధుని లడ్డు 1,11,000

**పెద్దపులి నాగారం గ్రామంలో... పెద్దల సమక్షంలో చెన్న సంతోష్, చిన్న రామ్ చరణ్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 05:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... బొడ్రాయి పూడ చెట్టు మహా గణనాథుని వద్ద.. చెన్న బ్రదర్స్.. చెన్న సంతోష్, చెన్న రామ్ చరణ్. కలిసి గ్రామ పెద్దల సమక్షంలో 1,11,000/- రూపాయలకు లడ్డుని కైవసం చేసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ వార్డు మెంబర్లు మాజీ ఎంపీటీసీలు యువజన సంఘం నాయకులు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువకులు , చిన్నారులు యొక్క కార్యక్రమంలో పాల్గొని.. విజయవంతం చేయడం జరిగింది

# ఘనంగా ఉప్పల్ భరత్ నగర్ వినాయక నిమజ్జనం

**బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 5 :** ఫుల్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ భరత్ నగర్ లో బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భరత్ నగర్ శ్రీ గణపతి ఉత్సవాలను నవరాత్రులు పూజలు సంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిపి శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ఉప్పల్ నల్లచెరువు దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక వినాయక కొలనులో నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా పిల్లి నాగరాజు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే గణనాథుడు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశామన్నారు ఈ గణపతి పూజలో పాల్గొన్న ప్రతి ఒక్క భక్తులకు సహకరించిన మిత్రులకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

16

శనివారం
6 సెప్టెంబర్ 2025


# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**నేటి సాక్షి జగిత్యాల టౌన్:పూరేల బాపు :** గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదేవిదంగా గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణ%శీ% లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలు టవర్ సర్కిల్, లడ్డూ కాజా, తీన్ ఖని, నిమర్జనం జరిగే చింత కుంట చెరువు ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణేష్ నిమజ్జనోత్సవ%శీ% ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది అని, నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24 %ఠ% 7 పని చేస్తూ భద్రత పరంగా పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పోలీసు వారి సూచన కనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్థానిక గజ ఈతగాళ్ళ ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉ ంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ,రఘు చందర్, ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్ , రామ్ నర్సింహారెడ్డి, రవి, , మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్. ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో మైక్రో బ్రూవరీలు

## జిల్లాలకూ విస్తరించనున్న 'బీరు కల్చర్'

- **1000 అడుగుల స్థలం.. రూ.1 లక్ష ఫీజు మాత్రమే.!**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్ర ప్రభుత్వం మరో వినూత్న నిర్ణయంతో ముందుకొచ్చింది. ఇకపై 'బీరు' అనేది కేవలం హై–ఫై పబ్‌లు, స్టార్ హోటళ్లకే పరిమితం కాదు. సాధారణ హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, పర్యాటక కేంద్రాల్లోనూ కస్టమర్లకు అందుబాటులోకి రానుంది.! ఎగ్జైజ్ శాఖ నూతన నోటిఫికేషన్ జారీచేసి మైక్రో బ్రూవరీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేవలం 1000 చదరపు అడుగుల స్థలం ఉంటే చాలు.. రూ.1 లక్ష ఫీజుతో లైసెన్స్ సులభం. ఇప్పటివరకూ పరిమిత సంఖ్యలో మాత్రమే లైసెన్సులు జారీ చేసిన ప్రభుత్వం.. ఇకపై ఎన్ని అప్లికేషన్లు వచ్చినా అన్నింటికీ అనుమతి ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో హైదరాబాద్ వరకు మాత్రమే పరిమితమైన 'బీరు కల్చర్'.. ఇప్పుడు జిల్లాలకూ విస్తరి ంచనుంది. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ నగరాలు కూడా ఈ పరిధిలో చేరాయి. చిన్న పెట్టుబడిదారులకు, హోటల్ వ్యాపారులకు, పర్యాటక రంగానికి ఇది బంగారు అవకాశం. ప్రభుత్వానికి కొత్త ఆదాయం.. ప్రజలకు కొత్త అనుభవం.. రెండూ కలిసొస్తున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### 'బీరు కల్చర్'కు బీజం

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బీరు సంస్కృతిని విస్తరించేందుకు పెద్ద అడుగు వేసింది. ఇప్పటి వరకు మైక్రో బ్రూవరీలు కేవలం హైదరాబాద్ సెంట్రిక్‌గా, ఐదు స్టార్ హోటళ్లకు, కొన్ని పబ్‌లకే పరిమితమయ్యాయి. కానీ తాజా నిర్ణయంతో పరిస్థితి మారిపోనుంది. ఎగ్జైజ్ శాఖ ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, కేవలం 1000 చదరపు అడుగుల స్థలం కలిగిన ఏ వ్యాపారవేత్త అయినా రూ.1 లక్ష అప్లికేషన్ ఫీజు చెల్లించి మైక్రో బ్రూవరీ



అనుమతిని పొందవచ్చు.

### అప్లికేషన్లకు ఎలాంటి పరిమితి లేదు

మునుపటి విధానంలో పరిమిత లైసెన్సులు మాత్రమే ఇవ్వడం వల్ల అనేక వ్యాపారులు వెనక్కు తగ్గారు. కానీ ఈసారి నిబంధనల ప్రకారం ఎన్ని దరఖాస్తులు వచ్చినా అన్ని ఆమోదిస్తామని ఎగ్జైజ్ శాఖ స్పష్టం చేసింది. దీనివల్ల చిన్న పెట్టుబడిదారుల నుంచి పెద్ద వ్యాపారవేత్తల వరకు అందరికీ అవకాశాలు లభించనున్నాయి.

### జిల్లాలకూ విస్తరించనున్న బీరు కల్చర్

నోటిఫికేషన్ ప్రకారం, 'టీసియూఆర్' పరిధిలోని జిహెచ్ఎంసి, బోడుప్పల్, జవహర్‌నగర్, పీర్జాదిగూడ, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట్, మీర్‌పేట్ మున్సిపాలిటీలు ఈ కొత్త పాలసీ కిందకి వస్తాయి. అదనంగా, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లు కూడా జాబితాలో చేర్చబడ్డాయి. దీంతో హైదరాబాద్ మాత్రమే కాకుండా జిల్లాలకూ క్రాఫ్ట్ బీరు కల్చర్ విస్తరించనుంది.

### వ్యాపారులకు బంగారు బాట

హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, పర్యాటక ప్రదేశాల్లో మైక్రో బ్రూవరీలు ఏర్పాటు చేసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. చిన్న స్థాయి పెట్టుబడితో కొత్త వ్యాపారం ప్రారంభించే అవకాశాన్ని అందించడం వల్ల వ్యాపారులకు ఇది బంగారు బాటగా మారనుంది. ఇప్పటికే జిల్లాల్లో పలు హోటల్ యజమానులు దరఖాస్తు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని సమాచారం.

### ప్రభుత్వానికి భారీ ఆదాయం

మైక్రో బ్రూవరీల విస్తరణ వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు పర్యాటక రంగానికి ఊపు రావడంతో రాష్ట్రంలో టూరిజం ఇన్‌ఫ్లో పెరగనుంది. 'యువతకు కొత్త అనుభవం, వ్యాపారులకు కొత్త అవకాశం, ప్రభుత్వానికి కొత్త ఆదాయం.. మూడు లాభాలు ఒకేసారి వస్తాయి' అని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

### క్రాఫ్ట్ బీరు విపణికి ఊపు

దేశవ్యాప్తంగా క్రాఫ్ట్ బీరు డిమాండ్ పెరుగుతున్న తరుణంలో తెలంగాణ తీసుకున్న ఈ నిర్ణయం సకాలంలో తీసుకున్న అడుగుగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఫుడ్ కల్చర్‌లో భాగంగా బీరు వినియోగం పెరుగుతుండటంతో, మైక్రో బ్రూవరీల బూమ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమివ్వనుంది.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతర కృషి

- **చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్**
- **ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యల రహితంగా చంద్రగిరి నియోజకవర్గంముగా తీర్చిదిద్దుతాం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి రూరల్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తునట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని గారు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే. ఎమ్మెల్యే గారు ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వ హిస్తున్నారు.... చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి సోమవారం నిర్వహించి ప్రజా వేదిక అధికారులు చేపట్టే సమస్యల పరిష్కార వేదికకు అనుగుణంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే పులివర్తి నాని. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**నేటి సాక్షి, హయత్‌నగర్:** విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉ పాధ్యాయుల పాత్ర కీలకమని శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం సతీష్ అన్నారు. శుక్రవారం హయత్ నగర్ పరిధిలోని సాయి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ లో 9వ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏటీఎం సతీష్ మాట్లాడుతూ విద్యార్థులను సరైన మార్గంలో తీసుకువెళ్లడంలో టీచర్ల పాత్ర అనిర్వచనీయమన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి ఉపాధ్యాయుల పాత్ర, త్యాగాల గురించి వివరించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘు వంశీ, డీన్ రఘుపతి, సీ బ్యాచ్ ఇన్




చార్జి సోమయ్య, ప్రైమరీ ఇన్ చార్జి స్వరూప రాణి, ప్రీ ప్రైమరీ ఇన్ చార్జి మాధవి, ఏవో ప్రమోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరిగుంతం గ్రామంలో గణేషుడి ఊరేగింపు నిమజ్జనం



**నేటి సాక్షి.( భూమయ్య) మెదక్ జిల్లా కొల్చారం :** వరిగుంతం పట్టణానికి చెందిన విశ్వ మిత్ర యూత్యువజన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడి నిమజ్జన ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. నవరాత్రులు గణపతిని ఆరాధించి ఉత్సవాలు నిర్వహించిన యువకులు శుక్రవారం నిమజ్జనం వేళ స్వామి వారి విగ్రహన్ని టారక్టర్ పెట్టి ఊరే ఊరేగింపు చేశారు ఆనంతరం స్థానిక వాగులో నిమజ్జనం చేసారు. మహిళలు కోలాటం ఆడుతూ ప్రత్యేక ఆకర్శనగా నిలిచారు. అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం వరిగుంతం గ్రామంలోని విశ్వ మిత్ర యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం కన్నుల పండవగా జరిగింది. పచ్చదనంతో కూడిన కొబ్బరి పందిరి మధ్య మట్టి వినాయకుని ప్రతిమ చూపరులను ఎంతో ఆకట్టుకుంది. భక్తి, ఆహ్లాదంతో పాటు పర్యావరణహితంగా నిర్వహించిన వినాయక నిమజ్జనాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వమిత్ర సంఘం మహిళలు, యువతి, యువకులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లుతున్న దృశ్యంవద్ల బ్రహ్మాచారీ వడ్ల అశోక్ చారీ అవుసుల సతీష్ చారీ బొడ రాజు వడ్ల శ్రీకాంత్ చారీ వడ్ల ప్రశాంత్ చారీ వడ్ల ప్రవీణ్ చారీ శెగ్గరి భాను బంజ సాయి చాకలి ప్రవీణ్ వడ్ల ప్రభు చారీ సలే విష్ణు వరుణ్‌జి బొద సతీష్ కమ్మరి కిరణ్ చాకలి నవీన్ చాకలి అశోక్చాకలి దేవబోడ నిక్కి తిమ్మయగరి రంజిత్ గౌడ్

# మల్లారపు శ్రీరాములుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శ..!



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్.టి.ఐ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములును చంద్రగిరి నియోజక వర్గం పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామంకు చెందిన ఆయన గత మూడు రోజుల క్రితం అనారోగ్యం తో ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నారు. ఆ విషయం తెలుసుకున్న మోహిత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వర రెడ్డి, పార్టీ నేతలు భానుకుమార్ రెడ్డి, కోటీశ్వర రెడ్డి, మన్నూరు శివ, ముని, తులసీ రెడ్డి, శెల్వం, మల్లారపు వాసు, గోపి, వినోద్ రెడ్డిలు వున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంలో విద్యారంగంలో కృషి చేస్తున్న 15 మంది ప్రముఖ ఉపాధ్యాయులును సన్మానించి, వారి సేవలను కీర్తించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర అపూర్వమని, సమాజం అభివృద్ధికి ఉపాధ్యాయులు చూపుతున్న కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని కార్యక్రమంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి,సెక్రటరీ ఏలేటి లక్ష్మారెడ్డి,కోశాధికారి నల్ల గంగాధర్,Character President Dr.గండ్ర దిలీప్ రావు,RC గుంటుక సురేష్ బాబు,Micro Cabinet Member ఆడేపు మధు,District Lions Quest పోతని ప్రవీణ్,District Core Team Members అన్నం అనిల్,ఉ షాకిరణ్,మంచాల జగన్,kg క్రిష్ణ,గుంటుక మహేష్,గాజంగి నాగభూషణం,పోతని నవీణ్ కుమార్,కల్లెం గంగారెడ్డి,బెజ్జంకి శ్రీనివాస రావు గంగుల రాజశేఖర్,స్థానిక గౌరవ అతిథులు, విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతాభావాన్ని తెలియజేశారు.